"జెట్రాన్" హిందూస్థాన్ 5 HP డీజిల్ ట్రాక్టర్లు సరఫరా. ఈ ట్రాక్టర్లు బరువుతక్కువలో దమ్ము చేయుటకు మలచబడినవి. ధర రు. 12,400/- (పన్నులు, డెలివరీ ఛార్జీలు అదనం) "జెట్రాన్" హిందూస్థాన్ 50. HP డీజిల్ ట్రాక్టర్లు అధిక బరువును లాగుటలో ప్రసిద్ధి చెందినవి. ధర రు. 17,650 (పన్నులు, డెలివరీ ఛార్జీలు అదనం) రెడీస్టాకునుండి దొరకును. పేరు పొర్టులు మీవద్ద దొరకును. నర్సీను మా ప్రత్యేకత. డిస్ట్రిబ్యూటర్లు : పోస్ట్ : 498
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
H. O. రాజగోపాలాచారివీధి, విజయవాడ-2
బ్రాంచీలు : నెల్లూరు, కాకినాడ, మరియు గుంటూరు.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

# ఆంధ్రపత్రిక

Regd: No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 336

కవిరాజ్ యస్.యన్.సేన్ & కంపెనీ కలకత్తా వారి చే తయారు చేయబడిన ప్రశస్తమైన
బృహత్ అమృతవల్లికషాయ
రక్తశుద్ధిచేసి, చర్మవ్యాధులను పోగొట్టును.
కవిరాజ్ యస్.యన్.సేన్ & కంపెనీ కలకత్తా-1
ఆంధ్ర, మైసూరు రాష్ట్రములకు సోలా ఏజంట్లు: ఆక్సిలియేటెడ్ ఏజన్సీస్ పి.బి.నెం. 116, విజయవాడ-1.

విజయవాడ, సోమవారం 14-3-1966 THE ANDHRA PATRIKA MORNING * * * 6 పుటలు : 10 పైసలు

# అమృత్‌సర్‌లో అల్లరిమూకలపై రెండుచోట్ల పోలీస్ కాల్పులు

## ఒకనిమృతి: సుబా వ్యతిరేకుల చే లూధియానాలో పోస్టాఫీసులుదగ్ధం

### ప్రదర్శకులను చెదరగొట్టడానికి బెత్తాలు, బాష్పవాయువు ప్రయోగం

అమృత్‌సర్, మార్చి 13 :

పంజాబీ సుబాకు వ్యతిరేకంగా ఆందోళనను జరుపుతున్న అల్లరి మూకలపై పోలీసులు నేడు రెండు చోట్ల కాల్పులు జరిపారు. తత్ఫలితంగా 15 సంవత్సరాల వయస్సుకల రవీంద్రకుమార్ అనే బాలుడు మరణించాడు. మరి ముగ్గురికి పరిస్థితి విషమంగా వున్నది.

పంజాబీసుబా వ్యతిరేకులు నేటి మధ్యాహ్నం లూధియానా పురానీ త్వాలీ ప్రాంతంలోని ఆరుసబ్-పోస్టాఫీసుల మీద, ఒక రైల్వేబుకింగ్ ఏజెన్సీ కార్యాలయంమీద దాడిచేసి అక్కడి రికార్డులను, కుర్చీలు, బల్లలు మొదలైన సామగ్రిని తెదితర దస్తావేజులను తగలబెట్టివేశారు.

అంతేకాక పురానీకొత్వాలీలోని రికార్డు లన్నింటిని దుండగులు పరభరామ్ ప్రీతి కాపించారు. పెక్కు ఉర్దూల పెట్టెలను కూడా వారు తగులబెట్టినట్లు వార్తలు అందాయి. మళ్ళీ ఏడ్‌పోస్టాఫీసు-రైల్వే బుకింగ్ [illegible] ప్రయత్నించిన కొందరు [illegible] ఏర్పాటుచేసిన పోలీసులు బెత్తాలను ప్రయోగించి [illegible] తమను చుట్టుముట్టి [illegible] అదుపు చేయడానికి పోలీసులు ఆదనపు బెత్తాలు ప్రయోగించారు. మూకలను చెదరగొట్టడానికి బాష్పవాయువుగుండ్లను ప్రయోగించారు.

అమృత్‌సర్‌లో కళాశాల విద్యార్థులు, సిఖ్ విద్యార్థులు, హిందూ కళాశాల ప్రాంతాలనుంచి రాత్రి పోలీసు దళాలను ఉపసంహరించివేశారు.

అమృత్‌సర్ పురపాలక సంఘం సీనియర్ సభ్యులతోను, కాంగ్రెస్, అకాలీ, జనసంఘం నాయకులతోను చర్చలు జరిపిన త్వరాత కర్నల్ భాయ్ సింగ్, హిందూ కళాశాల ప్రాంతాలనుంచి పోలీసు బలగాలు జిల్లా అధికారులు ఉపసంహరించారు.

అమృత్‌సర్‌లో జరిగిన సంఘటనలను పురస్కరించుకొని ఇంతవరకు పోలీసులు 23 మందిని అరెస్టు చేశారు. 70 మందిని నిర్బంధంలోనికి తీసుకొన్నారు.

పంజాబ్ రాష్ట్రంలోని ఇతర కల్లోలిత ప్రాంతాలలో కూడా కొత్తగా సంఘటనలు జరిగినట్లు వార్తలు రాలేదు.

## జలంధర్‌లో నల్గురు అరెస్టు

జలంధర్, మార్చి 13 : దేశరక్షణ నిబంధనల్రకింద నేటి ఉదయం ఇక్కడ పోలీసులు నల్గురు జనసంఘం నాయకులను అరెస్టు చేశారు.

అరెస్టయినవారి పేర్లివి : శ్రీ నరేంద్ర వర్మ, శ్రీ రామ్‌లాల్‌గుప్త, శ్రీ రామ్‌లాల్ బజాజ (మ నిసిపల్ కమిషనర్), శ్రీ ప్రేమ్ బోర్డ్.

జనసంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ బాలరాజ మధోక్, పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు ప్రకాశ్ వీర్ శాస్త్రి, లాల జగత్ నారాయన్, మరో ఏడుగురు ఇతరులు, దవుర్జన్యకాండను ఖండనాదినలపించిగా అమృతసర్ ప్రజలకు, ప్రత్యేకించి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

## బెంగాల్‌లో పరిస్థితి

### ప్రతిపక్ష ఎం. పీ లతో ప్రధానమంత్రి చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 13—పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితి గురించి పార్లమెంట్‌లోని ప్రతిపక్షాల ప్రముఖ సభ్యులతోను, ఆ రాష్ట్రానికి చెందిన సభ్యులతోను ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఇష్టాగోష్ఠి సమావేశం జరిపారు.

పశ్చిమ బెంగాల్‌కు చెందిన కాంగ్రెస్ ఎం. పీ. లతో కూడా ఆమె విడిగా చర్చలు జరిపారు. ఈ సమావేశాలు రెండూ ప్రధాన మంత్రి నివాస భవనంలో జరిగాయి. ఇవి ఒక్కొక్కటి 45 నిముషాలు సేపు కొనసాగాయి.

బెంగాల్ పరిస్థితిపై ఇటీవల అల్లర్లు జరిగిన ప్రాంతాలకు వెళ్ళి వచ్చిన సభ్యులకు [illegible] వారి [illegible] ఈ సమావేశాలు ఏర్పాటు చేశారు.

ఈ చర్చలు న్యూఢిల్లీ అన్ని విషయాలపై కొనసాగాయి. పశ్చిమ బెంగాల్‌లో ఆహారపరిస్థితి, శాంతిభద్రతల పరిస్థితి ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి.

## బెంగాల్ అల్లర్లపై దర్యాప్తు సంఘం

### — శ్రీ పి. సి. సేన్ ప్రకటన

కలకత్తా, మార్చి : 13 : రాష్ట్రంలో ఇటీవల కల్లోల పరిస్థితులకు దారితీసిన వివిధ అంశాలను, కారణాలను గురించి దర్యాప్తు చేసేందుకు దర్యాప్తు సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న తన నిర్ణయాన్ని ఎస్సీమ బెంగాల్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తూ ఈ దర్యాప్తు సంఘానికి హైకోర్టు న్యాయమూర్తి కాని, మాజీ న్యాయమూర్తి కాని అధ్యక్షులుగా ఉంటారన్నారు.

నేటి పత్రికా గోష్ఠికి కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ జి. ఎల్. నందా, కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ సేన్ మంత్రివర్గ సహచరులు కొందరు కూడా హాజరైనారు.

ప్రస్తుత ఆహార ఆందోళన సందర్భంగా దేశరక్షణ నిబంధనల కింద అరెస్టయిన 18 మంది శాసన సభ్యులతో సహా 30 మందిని విడుదల చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఈ విడుదల ఉత్తర్వు నేటి రాత్రి జారీ చేస్తారని ఆయన చెప్పారు.

—:o:—

## లీషాన్‌చీ పాకిస్తాన్ యాత్ర

### మార్చి, ఏప్రిల్ నెలలలో

కరాచీ, మార్చి 13 : కమ్యూనిస్టు చైనా అధ్యక్షుడు లీషాన్‌చీ పాకిస్తాన్‌కు మైత్రీ పూర్వకయాత్ర జరపనున్నట్లు విదేశాంగశాఖ నేడు రాత్రి ప్రకటించింది.

చైనా అధ్యక్షుడు మార్చి ఆఖరువారంలో లేదా ఏప్రిల్ మొదట్లో పాకిస్తాన్ వస్తారని, ఏప్రిల్ మధ్యలో తూర్పుపాకిస్తాన్ వెడతారని ప్రకటనలో పేర్కొన్నారు.

చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీ కూడా పాకిస్తాన్ వస్తారని ప్రకటనలో తెలిపిరి.

## ఈ 14 న ఢిల్లీకి పాక్ విమాన బలసేనాని రాక

న్యూఢిల్లీ, మార్చి 13 : భారత విమాన బలసేనాని చీఫ్‌మార్షల్ అర్జున్‌సింగ్‌ను కలుసుకునేందుకు పాకిస్తాన్ విమానబల సేనాని వైస్‌మార్షల్ నూర్‌ఖాన్ ఈ 14 వ తేదీన న్యూఢిల్లీ వస్తారు.

చీఫ్‌మార్షల్ అర్జున్‌సింగ్ ఫిబ్రవరి మూడవ వారంలో పెషావర్‌వచ్చి, తమను కలుసుకున్నందుకు ప్రతిగా పాక్ విమానబల సేనాని ఇప్పుడు ఢిల్లీ వస్తున్నారు.




## జకార్తాలో పశాంతత

### నగర వీధులనుంచి సేనల ఉపసంహరణ

జకార్తా, మార్చి 13 : ఇండోనేసియా రాజధాని నగరంలో నేడు యుద్ధపూర్వ పరిస్థితి నెలకొంది. నగరవీధులనుంచి సేనలను, సాయుధ శకటాలను ముందుగా నుంచెలను ఉపసంహరించివేశారు.

శాంతియుత విప్లవంలో సాయుధ దళాల ప్రధానాధికారి జనరల్ సుహార్తోకు అధికారాన్ని హస్తగతం చేసిన అధ్యక్షుడు సుకర్నో 64 కిలోమీటర్ల దూరంలోని బొగోర్‌లో వున్నారని అధ్యక్షభవనం వర్గాలు తెలియజేశాయి.

విదేశాంగశాఖ కార్యాలయభవనంపై మాత్రమే యిప్పుడు కట్టుదిట్టమైన సైనిక కావలా వున్నది.

—:o:—

## శ్రీ సంజీవరెడ్డి

విజయవాడ, మార్చి 13 — కేంద్ర పారిశ్రామిక మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి భువనేశ్వర్ నుండి విమానంలో నిన్నటి వరం మీదుగా ఈ సాయంత్రం హైదరాబాద్ వెళ్ళారు. గన్నవరం విమానాశ్రయంలో పట్టణ ప్రముఖులు వారిని కలుసుకొన్నారు.

## 'కాశ్మీర్‌ను విభజించే ఏర్పాటు లేదు'

### తాష్కెంట్ ప్రకటనపై వదంతులను ఖండిస్తూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ ప్రకటన

శ్రీనగర్, మార్చి 13 :

కాశ్మీర్ విభజనకై పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌కు స్వర్గీయ లాల్‌బహదూర్ శాస్త్రికి మధ్య ఒక రహస్య ఒప్పందం కుదిరిన తర్వాతనే తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు జరిగాయన్న గాలి వార్తలను కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ నిన్న ఖండించారు.

కాశ్మీర్‌ను విభజిస్తారని, తాష్కెంట్ ఒప్పందం క్రింద కాశ్మీర్‌లోయలోని కొంత భాగం పాకిస్తాన్‌కు వెడుతుందని వినవస్తున్న వదంతులలో ఆవగింజలో అరవయ్యో వంతు కూడా సత్యంలేదని ఆయన చెప్పారు.

పూంచ్, రాజౌరీ, మెంధార్, నౌషేరా రంగాలను పాకిస్తాన్‌కు బదలాయిస్తారన్న వార్తలు నిరాధారమని ఆయన అన్నారు.

కాశ్మీర్ భారత్‌లో అని భాజ్య ప్రాంతమని, దానిపై సంప్రతింపులు జరపడానికి వీలు లేదని శ్రీ శాస్త్రి స్పష్టం చేసినట్లు ఆయన చెప్పారు.

## త్రివిధ బలాలమధ్య ఐక్యత ఆవశ్యకత

### జనరల్ జె. ఎన్. చౌధురి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 13:

త్రివిధ బలాలమధ్య ఐక్యత అవసరం ఎంతైనా కలదని, ఏ విభాగంకూడా తనకు తానుగా శూన్యంలో మనజాలదని భారత్ పదాతి దళాల సర్వసేనాని జనరల్ జె ఎన్. చౌధురి నే డిక్కడ వక్కాణించారు.

దేశరక్షణకు ఈ సమైక్యత అవసరమనీ, ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన పోరాటంలో ఈ ఐక్యత బాగా ప్రదర్శితమైనదని జనరల్ చౌధురి వివరించారు.

బేగంపేట విమానాశ్రయంలో పైలెట్లు, నావిగేటర్లు జరిపిన విన్యాసం సందర్భంలో జనరల్ చౌధురి ప్రసంగిస్తూ, అన్నివేళల త్రివిధబలాల మధ్య ఐక్యత పరిరక్షించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగాలలో పురోగమించడానికి దగ్గర మార్గాలు లేవని ఆయన గుర్తు చేశారు. వృత్తిలో పరిజ్ఞానం, కష్టించి పనిచేయడానికి ప్రత్యామ్నాయాలు వుండవని ఆయన ఉద్బోధించారు.

ఆధిక్యతకోసమై, తాము తప్పుగా భావించిన విషయంతో రాజీపడవలదని జనరల్ చౌధురి హితవు చెప్పారు.

"సర్వవేళల నీవు భారత పౌరుడవని, భారతీయుడవ"నే విషయాలను గుర్తుంచుకోవాలని జనరల్ చౌధురి పైలెట్లను, నావిగేటర్లను ఉద్బోధించారు.

పైలెట్ ఆఫీసర్లు, భారత వైమానికదళం నెలకొల్పిన ఉత్తమ సాంప్రదాయాలను అనుసరించగలరని జనరల్ చౌధురి ఆశాభావం వెలిబుచ్చారు.

అంతకుముందు పైలెట్లకు, నావిగేటర్లకు జనరల్ చౌధురి పతకాలు బహూకరించారు. నల్గురు నౌకాదళాధికారులకు కూడా పతకాలు బహూకరించారు.

తన 38 ఏండ్ల సర్వీసులో కష్టపడి పని చేయడానికి ప్రత్యామ్నాయం లేదనే విషయం తెలుసుకొన్నానని జనరల్ చౌధురి తెలియజేశారు.

అంతకుముందు విన్యాసం చేస్తున్న అధికారులను జనరల్ చౌధురి తనిఖీ చేశారు. తర్వాత విన్యాసం, గౌరవాభివందనం జరిగాయి.

బేగంపేట వైమానిక కేంద్రంలో ప్రభావక్రమాండింగ్ ఆఫీసర్ (రవాణా శిక్షణ విభాగం) గ్రూప్ కెప్టెన్ జి. డి. ఎస్సీనో కమిషనింగ్ ఆఫీసర్లను పరిచయం చేశారు.

శ్రీ ఎస్సీనో నివేదిక సమర్పించిన అనంతరం విన్యాసంలో పాల్గొన్న విద్యార్థులకు కమిషన్ పదవీప్రదానం జరిగింది.

## ఆహార కొరతసమస్య రాజకీయ సంక్షోభానికి దారితీయబోదు

### —ప్రధాని ఇందిర స్పష్టీకరణ

న్యూయార్క్, మార్చి 14:

భారత్ తీవ్ర ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నా అది రాజకీయ సంక్షోభానికి మాత్రం దారితీయబోదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవల న్యూఢిల్లీలో రికార్డు చేసిన టెలివిజన్ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

అమెరికా బ్రాడ్ కాస్టింగ్ సంస్థ ప్రతి వారం నిర్వహించే సమస్యలు— సమాధానాలు" అనే కార్యక్రమం కింద ప్రశ్నలకు శ్రీమతి ఇందిరాగాంధి సమాధానమిస్తూ, పరిస్థితి అదుపులో ఉన్నదని చెప్పారు.

భారత్ కొన్ని ప్రాంతాలలో దుర్భిక్షాన్ని ఎదుర్కొంటున్నదని, అయితే ఆకలి మరణాలు లేవని ఆమె తెలిపారు.

అరగంటసేపు జరిగిన ఈ ఇంటర్వ్యూలో శ్రీమతి ఇందిరాగాంధి వియత్నాం, చైనా, భారత్— పాకిస్తాన్ సంబంధాలు తదితర అంశాలను గురించిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

వియత్నాం సమస్యను గురించి ఆమె ప్రస్తావిస్తూ సంప్రతింపులను ఏర్పాటు చేయడంలో భారత్ కోఆర్డినేటరనీ, అయితే ఇతరులు చేసే, విఫలమైన అంశాలను పునరుద్ఘాటించడంవల్ల ప్రయోజనం లేదని అన్నారు.

చైనాను గురించి ఆమె ప్రస్తావిస్తూ, ఆసియాలోని దేశాలను వాస్తవంగా స్వతంత్ర దేశాలుగా ఎదగనివ్వ, ఆర్థిక, రాజకీయ సుస్థిరతను సాధింపచేయడమే ఉత్తమ మార్గమన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను కలుసుకోవడం తనకు ఇష్టమేనని, ఇటీవలి పోరాటంలో కల్లోలితమైన మామూలు సంబంధాలను ఇంకా స్థాపితం చేయవలసి ఉన్నదని తాము భావిస్తున్నామని ఆమె అన్నారు.

తాష్కెంట్ ప్రకటన తర్వాత భారత్—పాకిస్తాన్ సంబంధాలను గురించి ఆమె ప్రస్తావిస్తూ పాకిస్తాన్ ఇంకా కోరుతున్న కాశ్మీర్‌లో జనవాక్య సేకరణకు అవకాశాన్ని త్రోసిపుచ్చారు. మతప్రాతిపదికపై జనవాక్య సేకరణ జరిపితే, అది భారత్‌లోనే కాక, ఇతర దేశాలలో కూడా పెక్కు సమస్యలకు దారితీస్తుందని, భారత్ సుస్థిరతకు కూడా దెబ్బ తగులుతుందని ఆమె అన్నారు.

భారత్ శక్తి సన్నగిల్లితే ఎవరికీ దాయకంకాదు. పాకిస్తాన్‌కు కూడా ప్రమాదకరమని నేను భావించడం అని ఆమె పారు.

భారత్ నేడు ఎదుర్కొంటున్న సమస్య ఆహార సమస్య అని, ఆహార ధాన్య క్రమంగా పంపిణీ చేయడమే కాక ఆహారోత్పత్తిని కూడా పెంచవలసి ఆమె అన్నారు.

ప్రస్తుత ఆహారం కొరత కొంత రాజకీయ సంక్షోభానికి దారితీస్తుందా అని సందేహాన్ని ఆమె వ్యక్తం చేస్తూ, ఆ విధంగా జరగదనే తాను భావిస్తున్నానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

"గాఢమైన దేశభక్తుడు, గొప్ప సాహసోపేత!" స్వర్గీయ సేట్ నర్సీ మాంజీ అటువంటి పొగడ్తలను పొందుట కెంతో అర్హులు. ఆ పొగడ్తలు నేటికిని మన మనసుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి.

సఫలమైన స్వప్నం... ఫలించిన పరిశ్రమ !

గాఢమైన దేశభక్తుడు కనుక స్వదేశీ పుద్యమంలో మిక్కిలి పుత్తేజితుడైనాడు. గొప్ప సాహసోపేతకనుక స్వదేశీ పొగాకు పరిశ్రమావకాశాల కెంతో ఆకర్షింప బడినాడు. ఆయనను ఆవరించిన ఆటంకాలను, కష్టనష్టాల నన్నిటినీ లెక్కచేయక గోల్డెన్ టొబాకో కంపెనీని 1930 లో స్థాపించెను. తదుపరి కొన్ని సంవత్సరాలు కూడా ఆయన భయంకరమైన పోరాటాన్ని సాగించవలసి వచ్చింది. కాని దానితో ఆయన నిరాశ చెందలేదు, క్రుంగిపోలేదు, లొంగిపోలేదు. అకుంఠిత కార్యదీక్షతో పట్టువదలక బాల్యావస్థలో నున్న యీ సంస్థను పెంపొందించి చివరకు స్థిరపరచెను. గాఢాంధకారంలో నున్న సిగరెట్ పరిశ్రమా చరిత్రలో అది ఒక సంతోషకరమైన మైలురాయి. దేదీప్యమానంగా వర్ధిల్లుచున్న గోల్డెన్ టొబాకో కంపెనీ యీ నాడు ఆయన జ్ఞాపకార్థముగా నిర్మించిన సజీవ చిహ్నము.

స్వాపపని జన్మదినోత్సవ సందర్భముగా ఆయన గౌరవార్థము, గోల్డెన్ టొబాకో కంపెనీ వారి కార్యాలయములన్నీ పేరు మూసివేయబడును.

స్వర్గీయ సేట్ నర్సీ మాంజీ స్వదేశీ సిగరెట్ పరిశ్రమా పితామహుడు.

14-3-1887—19-1-1944

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56

భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

GT.(Sp.)31-TEL. Greeks' Advts.

బదరీలో ప్రథమ జ్యోతి దర్శనం!
తేది 15 4 66 న రాజమండ్రి నుండి కాశ్మీరు, కాశీ, బదరీ, ద్వారక మొ.
శ్రీ రామా యాత్రా సర్వీసు
టూరిస్టు కారు, న్యూ జనతా కంపార్టుమెంట్లు
32 వ పర్యాయము బయలుదేరుచున్నవి.
అనేక ఆధునిక సౌకర్యములతో, అత్యుత్తమ భోజన సదుపాయములతో, అనేక తీర్థ, క్షేత్ర, పారిశ్రామిక, జాతీయ నాయకుల దర్శనములు.
వివరములకు :
పి వెం. సుబ్బరాజు, పోదూరు, (Via) మార్టేరు, ప.గో. జిల్లా. A P

ఆంధ్రపత్రిక
పరాభవ ఉగాది సంచిక
త్రివర్ణ ముఖచిత్రము. ప్రముఖరచయితల కథలు. గేయాలు, వ్యాసాలతో ఆకర్షణీయమైన చిత్రములతో సర్వాంగ సుందరంగా వెలువడనున్నది. వెంటనే మీ ప్రతిని మా న్యూస్ ఏజంటువద్ద రిజర్వుచేసుకొనండి.
విడి ప్రతి వెల రూ. 3/— లు.
రిజిస్టరు పోస్టు ద్వారా రూ. 4/— లు.
మేనేజరు

**లాల్ బహదూర్ శాస్త్రి జీవితము**

వీరి చరిత్ర బాల్యము నుండి అంత్యము వరకు 26 పాఠాలతో ఉపయోగపడుతూ ప్రాయబడింది. మన దేశంలో వచ్చిన చరిత్రము. 150 పేజీల పుస్తకము. వెల రూ. 2/—

**బాలసరస్వతి బుక్ డిపో**
**మద్రాసు - 1**


## లోకల్ లైబ్రరీ అథారిటీ, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు

### టెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి సంవత్సరానికి 2,000—00 విలువగల గోడగడియారములు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు ఈ క్రింద పేర్కొంటున్న తేదీ వారిచే ది 16—3—1966వ తేదీ సాయంత్రము 5 గంటల వరకు యివ్వబడునని, టెండరులు, పూర్తి వివరములు ఆఫీసు డిపాజిటు పంపబడును.

**సి. గోవింద రావు, B.Sc;D.L;Sc.**
సెక్రటరీ

## ప్రొద్దుటూరు మునిసిపాలిటీ

### టెండరు నోటీసు

ప్రొద్దుటూరు మునిసిపాలిటీకి చెందిన పబ్లంకి వివిధ రకములైన, వివిధ పరిమాణములతో 200 జతల చెప్పులు సప్లయి చేయుటకై సీలువేసిన టెండర్లు 19—3—66 తేదీన సా. 4 గంటలలోపు దాఖలు చేయగోరబడుచున్నవి. అదే దినము సా. 4-30 గంటలకు టెండర్లు తెరువబడును. 18—3—66 తేదీన లేక అంతకుముందున పనిచేయుదినములలో యేవాడైనను, మునిసిపల్ ఖజానాలో రు. 2/—చెల్లించి టెండరు పిలుపు మరియు షరతులు సెట్టు పొందవచ్చును.

డిపాజిట్టుగా రు. 50/—చెల్లించవలెను. పోస్టేజీకు, కంపెనీలకు, యీ డిపాజిట్ మరియు యితర షరతులు సడలింపబడును. టెండరుతో శాంపిల్ పంపవలెను. ఆర్డరు యివ్బిన వారం రోజులలోగా సప్లయి పూర్తి చేయవలెను.

**సి. గోవింద రావు, B.Sc;D.L;Sc.**
సెక్రటరీ & స్పెషల్ ఆఫీసర్
10—3—66 ప్రొద్దుటూరు.

## అనంతపురము మునిసిపాలిటీ

### టెండరు నోటీసు

8—67 నం.కు ఈ క్రింద [illegible] సప్లయి చేయుటకు [illegible] టెండర్లు ఈ [illegible] 28—3—1966 [illegible]—00 గంటలవరకు అందుకొనబడును [illegible] అయితుమరి కెటుగా తెలిపిన ధరతో [illegible] మొత్తములను టెండరుతోకూడా పంపవలెను.

| | డిపాజిట్టు |
|---|---|
| 1. స్టేషనరీ సప్లయి | రు. 100/ |
| 2. పీరాల సప్లయి | 25/— |
| 3. ప్రింటింగు, బైండింగు పనులు | 25/— |

టెండరు షరతులు దరఖాస్తుపై ఉచితముగా పొందవచ్చును.

అనంతపురము, 8—3—66. } (సం) ఎస్. ఏ. జబ్బార్, సెక్రటరీ & స్పెషల్ ఆఫీసర్

ప్రతివాదికి సమన్

## మహారాజశ్రీ బంగానపల్లె డి ము కోర్టులో

O. S. 136/65

వాది: రామిరెడ్డిగారి చిన్న వెంకటరెడ్డి

VS

ప్రతివాది: పూజారి తిరుపలయ్య మై. గా. తండ్రి లక్ష్మణయ్య, పూరు చింలవ గ్రామం, తాడిపత్రి తాలూకా.

బనగానపల్లె తాలూకా చెర్వుపల్లి గ్రామం, లేటు పూజారి వెంకటస్వామి వారిపేర ప్రాయించిన ఆయకం బాకి అసలు, వడ్డీ రు. 224—00 లకు ఈకోర్టులో వాది పైదావా దాఖలుచేసినాడు కాన నీకేమైన ఆక్షేపణ వున్న 22—3—66తేదీన పగలు 10గంటలకు ఈ కోర్టుకు హాజరై తెల్పుకోవలెను. లేనందున మీ పరోక్షమందు తీర్మానించబడును.

**కె మద్దులేటిరెడ్డి**
అడ్వకేటు.
బనగానపల్లె, 1—3—66.

## మహారాజశ్రీ బంగానపల్లె డి ము కోర్టులో

O. P. 2/66

అర్జీదార్లు : గువ్వల సుబ్బమ్మ వైశ్య పెట్టిపాడు గ్రామం, కోలకుంట్ల తాలూకా

పెట్టిపాడు గ్రామం లేటు గువ్వల సుబ్బారెడ్డి అను వలదు సంధ్యాల స్టేట్ బ్యాంకిలో కుదువ వుంచిన సొత్తులను అర్జీదార్లు వారసులనుకొనుటకు సక్సెషన్ సర్టిఫికేటు కోరి, ఈ కోర్టులో అర్జీ దాఖలు చేసినారు. అందుపై ఎవరికైన అక్షేపణ వున్న ఈ కోర్టులో 26—3—66తేదీన పగలు 10 గంటలకు హాజరై తెల్పుకోవలెను. లేనందున మీ పరోక్షమందు తీర్మానించబడును.

**కె మద్దులేటిరెడ్డి**
అర్జీదార్లు అడ్వకేటు.
బనగానపల్లె, 4—3—66.

# పరిశ్రమలలో ఉత్పత్తిపద్ధతులు అభివృద్ధిపరిస్తే బహుమతులు

## సంజీవయ్య ప్రకటన: వస్తూత్పత్తి సంవత్సరానికి ప్రారంభోత్సవం

బెంగుళూరు, మార్చి 13:

దిగుమతి చేసుకుంటున్న వస్తువులకు బదులుగా వినియోగించుకొనదగు వస్తువులను కనుగొనేవారికి, పరిశ్రమలలో ఉత్పత్తి పద్ధతులను అభివృద్ధిపరచేవారికి తగు బహుమతులు ఇవ్వటం జరుగుతుందని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ డి సంజీవయ్య నేడు ఇక్కడ ప్రకటించారు.

కేంద్రప్రభుత్వం నూతన కల్పనల ప్రోత్సాహమండలి అన్న పేరుతో ఒక సంస్థని ఏర్పాటు చేసిందని, గత ఒకటి రెండు సంవత్సరాలలో ఉత్పత్తయిన నూతన కల్పనలు కొన్ని బహుమతులు స్వీకరించటం జరిగిందనీ కూడా శ్రీ సంజీవయ్య భాషణ వస్తూత్పత్తి సంవత్సరానికి ప్రారంభోత్సవం జరుపుతూ చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ, పరిశోధనా రంగంలో భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులకు లభించిన ప్రోత్సాహం లభించటం లేదని అన్నారు. గతంలో నుంచి, రాగిని విదేశీయులదనికి లోబడిన వారికి అక్షరాపాలయిస్తానని కొంటకాలంలోపలి తాము చేసిన ప్రకటనవల్ల "కొంత ఉత్సాహం" వ్యక్తమైందని ఆయన చెప్పారు.

(చిలకలూరి బిల్లారోని ఫర్‌దాడ్‌వద్ద గంధకం తయారీకి ఒక కర్మాగారం నెలకొల్పాలని మైసూరు ప్రభుత్వం సంకల్పించింది. ఆ ప్రాంతంలో రాగి, గంధకం ఖనిజాలు చెప్పుకోదగి (సమాణంలో లభిస్తాయి.)

శ్రీ సంజీవయ్య ఇటు ప్రసంగం కొనసాగిస్తూ, వస్తూత్పత్తిలో చెప్పుకోదగ ప్రభావం కనిపించాలంటే ప్రతిరంగంలోనూ వస్తూత్పత్తి ఉద్యమం కొనసాగాలనీ, అపారమైన సహజ సంపదలు, సాంకేతిక నిపుణులు మనుష్య సంపదా, ఉత్పాదకశక్తికల భారతదేశం వంటి దేశాలలో, ఆర్థిక ప్రగతిని సాధించడానికి వస్తూత్పత్తి అభివృద్ధిపరచటం ఒక్కటే మార్గమని కూడా ఆయన అన్నారు.

ఆర్థిక సౌభాగ్యాన్ని పెంపొందింపజేయుటమే వస్తూత్పత్తిని అభివృద్ధిపరచటంలో ప్రధాన లక్ష్యమనీ, ఇన్ని పంచవర్ష ప్రణాళికలు అమలు జరిగినా, ఇంకా అభివృద్ధి కార్యకలాపాలు కొనసాగినా దేశంలో ఇంకా దారిద్ర్యం, అజ్ఞానం, పౌష్టికాహారలోపత, నిరక్షరాస్యత ఉండనే ఉన్నవనీ, ప్రజల ఇబ్బందులను తొలగించడానికి వస్తూత్పత్తిని హెచ్చించటం ఒక్కటే తరుణోపాయమనీ శ్రీ సంజీవయ్య వివరించారు.

దేశం ఈనాడు అన్నిరంగాలలోనూ కొరతను ఎదుర్కొంటోందనీ, ముఖ్యంగా ముడిపదార్థాలు, విదేశీద్రవ్యం కొరత పీడిస్తున్నదనీ, ఈ కారణంగా వస్తూత్పత్తి ఉద్యమం మరింత ముఖ్యమైనదనీ కూడా శ్రీ సంజీవయ్య అన్నారు.

కొలంబో, మార్చి 13 : సైన్యంలోని విద్రోహశక్తులను అణచివేయవలసిందిగా, సింహళం సైన్యాధికారులకు తాత్కాలిక సైన్యాధిపతి బ్రిగేడియర్ రాస్పల్ పాన్ ఉత్తర్వులు జారీచేశారని తెలుస్తున్నది.


**ట్రాక్టరు అమ్మకము**

ట్రాక్టర్ అమ్మకమగును గద — ఫోర్డ్ డీసెల్ వర్క్స్ VF — ఇంజిన్—సింగిల్ సిలిండర్ డబుల్ స్ట్రోక్. 4. B.H.P బెల్ట్ పవర్. ధర రు. 4[illegible] Contact:- P Sundaram Transport dept. E.I.D. Parry Ltd. Nelli Kuppam

**కావలెను**

విజయవాడలోని ఒక రెడీమేడ్ డ్రెస్ షాపుకు సేల్స్ గర్ల్స్ కావలయును. దరఖాస్తులు బాక్సు నెం. 344. C/O ఆంధ్రపత్రిక, విజయవాడ — 3 కు పంపవలయును.

**వ్యాపారము**

హెవీ మెషినరీ ట్రాన్స్పోర్టర్ (2 బ్యాండ్ ఆల్ పరల్డ్) రు. 165/—లకు మీ స్థానిక ప్రాంతములో మీ విరామకాలములో నిర్వహించి నెలకు రు. 500/—సంపాదించుకొనే సామర్థ్యముగల ఏజెంట్లు కావలెను. నడే మా షరతులకు వ్రాయండి. ఉచితంగా పంపుతాము.
Post Box No. 1222. Delhi-6

**ఔషధములు**

నారసింహ లేహ్యము

మేహము, నిస్సత్తువలను హరించి రక్తవృద్ధిని, బలమును కలిగించును. 20 తు. డబ్బి రు. 4—00, లోబాపుష్ప లేహ్యం—అజీర్ణమును, మలబద్ధమును హరించి చక్కగా కాలవిరోచనమగును. 15 తు. రు.1—50
పి.సి.ఏ. అండ్ కో, పెరిదేసి, నెల్లూరు జిల్లా.

**ఏజెంట్లు కావలయును**

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, నచ్చిన వారపత్రిక భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకువీలుగా ఏజంట్లు కావలెను

| ఊరు! | జిల్లా! |
|---|---|
| జి. కొండూరు — | కృష్ణా |
| చెయ్యేరు — | తూ. గోదావరి |

మేనేజరు, ఆంధ్రపత్రిక


## బ్రిటిష్ మ్యూజియంలోని తెలుగు పుస్తకాలు

### ప్రభుత్వం సేకరించాలని శ్రీ వావిలాల అభ్యర్థన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 13—బ్రిటిష్ మ్యూజియంలో వున్న భారతీయ గ్రంథాలలో కొన్ని అతి ప్రధానమైన తెలుగు పుస్తకాలు కలవనీ, వీటిని సేకరించడం అవసరమని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నిన్న శాసనసభలో చెప్పారు. వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వున్న పాత వ్రాత ప్రతులను, తంజావూరు గ్రంథాలయంలో వున్న గ్రంథాలను తెచ్చి ఒకచోట వుంచాలని, రాష్ట్ర గ్రంథాలయం కూడా ఇదే అభిప్రాయంలో వున్నదనీ ఆయన అన్నారు. తంజావూరు గ్రంథాలయంలో ముందు మన తరపున ఒక అధికారిని నియమించవలసిన అవసరం వున్నదన్నారు.

బ్రిటిష్ మ్యూజియంనుంచి సేకరించిన జాబితా వంద లక్కడ కొన్ని మాత్రమే తెలుగు గ్రంథాలు వున్నట్లు తెలిసిందని మంత్రి అన్నారు. వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వున్నవీ, తంజావూరు గ్రంథాలయంలోవి, రాష్ట్ర గ్రంథాలయంలో వున్నవీ, ఇంకా మరెక్కడెక్కడ ఇటువంటి గ్రంథాలు వున్నవో వివరించి అట్టి గ్రంథాలు తీసుకోడానికి ఒక సంధానాన్ని చేస్తే బాగుంటుందా అనే విషయం ప్రభుత్వం ఆలోచనలో వున్నదని శ్రీ ఎం. ఆర్. అప్పారావు పేర్కొన్నారు.

శ్రీ అత్తలూరి పరమేశ్వరరావు తంజావూరు గ్రంథాలయంలో వున్న తెలుగు పుస్తకాలపై మనకు హక్కు వున్నదనీ, మంత్రిగారి సమాధానం చూస్తే ఆయనే వారికి వాటిని ధర్మం చేసేట్లు కనబడుతోందనీ, ఈ విషయంలో గట్టి చర్యలు అవసరమనీ అన్నారు.

అంతకు ముందు శ్రీ పోతుల గున్నయ్య ప్రధాన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలలో వున్న పాత వ్రాతప్రతులను గురించిన సమాచారాన్ని ప్రభుత్వానియమించిన రిసెర్చి ఆఫీసర్లు, సేకరించి కొన్ని జాబితాలు తయారు చేశారని, ఈ పని ఇంకా జరుగుతూనే వున్నదని మంత్రి తెల్పారు. ప్రాంతీయ చారిత్రాత్మక రికార్డుల పర్యవేక్షణ కార్యక్రమం కూడా ఆయన ఈ సందర్భంలో వివరించారు.

—:o:—

## బంగారు ఆభరణాల ఎగుమతికి గడువు

### ఈ సంవత్సరాంతం వరకు పొడిగింపు

న్యూఢిల్లీ, మార్చి 13—1963 జనవరి 10 వ తేదీకి ముందుగా ఉత్పత్తి చేయబడిన 14 కారెట్లు మేరిమికి మించిన బంగారు ఆభరణాలు, ఇతర వస్తువులు ఈ ఏడాది డిసెంబరు 31 వ తేదీవరకు ఎగుమతి చేయవచ్చు. అయితే ఆభరణాలలో బంగారం విలువ 40 శాతం మించి వుండకూడదు.

వ్యాపారులు తమ వద్ద నిల్వలు అమ్ముకునేందుకైనా సదుపాయం లేగడ ఈ నెల 31 వ తేదీవరకు మాత్రమే కలుగజేసినటు ఇక్కడ జారీ చేసిన అధికార ప్రకటన ద్వారా తెలుస్తున్నది. వర్తక సంఘాల విజ్ఞప్తులపై ప్రభుత్వం ఈ గడువు పొడిగించింది.

గంబియా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ ఎల్‌పాడ్జీ ఎ. జి. ఎస్‌జీ ఈ నెల 8 వ తేదీన రాష్ట్రపతి భవనంలో కలుసుకున్నారు.

# జలంధర్, హిస్సార్, పఠాన్‌కోట లూధియానాలలో దౌర్జన్యచర్యలు

## విద్యార్థులచే ప్రభుత్వ బస్సులు, జీపులు దగ్ధం: పంజాబీసుబా వ్యతిరేకాందోళన ఉధృతం: మంత్రి ప్రత

న్యూఢిల్లీ, మార్చి 12:

పంజాబీభాష మాట్లాడే ప్రాంతంతో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలన్న కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయానికి వ్యతిరేకంగా నిన్న అమృత్‌సర్‌లో విద్యార్థులు ప్రారంభించిన ఆందోళన నేడు జలంధర్, హిస్సార్, పఠాన్‌కోట, లూధియానాలకు వ్యాపించింది.

అమృత్‌సర్‌లో 144 వ శక్షన్ క్రింద విధించిన నిషేధాజ్ఞను విద్యార్థులు నేటి ఉదయం ఉల్లంఘించి, సుబా వ్యతిరేక నినాదాలుచేస్తూ వివిధ విద్యాసంస్థలకు వెళ్ళారు. వీరు మూడు ప్రభుత్వ బస్సులను ఆపుచేసి, వాటిలోని ఎయిర్ టాంకులను దిగివేయవలసిందనికోరి, వారు దిగగానే ఆ బస్సులకు నిప్పు ముట్టించారు. వారు రెండు పోలీసు జీపులను కూడా తగులబెట్టారు. విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీలను, బాష్పవాయువును ప్రయోగించారు.

లూధియానాలో నేటినుంచి మూడు రోజులపాటు కర్ఫ్యూను విధించారు. రాత్రి 8 గంటలనుంచి ఉదయం 8 వరకు యీ కర్ఫ్యూ అమలులో ఉంటుంది.

ఈరోజు మధ్యాహ్నం 3 గంటలనుంచి రేపు మధ్యాహ్నం 12 గంటలవరకు అమృత్‌సర్‌లో కర్ఫ్యూను విధించినట్లు నేడు చండీగఢ్‌లో పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ తెలిపారు. అయితే కర్ఫ్యూకాలంలో తమ తమ రేషన్‌లను ప్రజలు తెచ్చుకొనేందుకు అనుమతిస్తారని కూడా చెప్పారు.

జలంధర్‌లోకూడ ఒక పంజాబ్ రోడ్‌వేస్ బస్సుకు విద్యార్థులు నిప్పు ముట్టించారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

అమృత్‌సర్, జలంధర్, హిస్సార్, లూధియానాలలో పోలీసులతో విద్యార్థులు ఘర్షణపడ్డారు. విద్యార్థులు పోలీసులపై రాళ్లు రువ్వారు. ఈ సందర్భంగా ఎంబసీ గార్డు పడ్డారో తెలియలేదు. కాని యీ ఘర్షణలో సుమారు ఇరవైమందికి గాయాలు తగిలాయనీ, వీరిలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారనీ అధికారవర్గాలద్వారా తెలుస్తోంది.

పంజాబ్‌లోని వివిధ ప్రాంతాలలోను మాస్టర్ తారాసింగ్‌వర్గానికిచెందిన పదిమంది అకాలీదళ సభ్యులను, సుబ్బాలిక ప్రదర్శకులు 61 మందిని అరెస్టు చేశారు. వీరిలో జనసంఘపార్టీ శాసనసభ్యుడు శ్రీ బాలరాజ్ దాస్ టాండన్‌ను దేశరక్షణ నిబంధనలక్రింద కస్టడీలోనికి తీసుకున్నారు. సుబాను వ్యతిరేకించేందుకు నిన్నరాత్రి జనసంఘం ఏర్పాటు చేసిన కార్యనిర్వహణమండలిలో ఈయన సభ్యుడు.

### లూధియానాలో బాష్పవాయువు ప్రయోగం

విద్యార్థులను చెదరగొట్టేందుకు లూధియానాలో పోలీసులు రెండుసార్లు బాష్పవాయువును ప్రయోగించారు.

సుబా అనుకూలురకు, వ్యతిరేకులకు మధ్య కొట్లాట జరిగింది. ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకొన్నందువల్ల అరుగురు గాయపడ్డారు.

పోలీసులు బలప్రయోగంతో యీ గుంపులను చెదరగొట్టారు.

పోలీసులపై మరోజట్టు రాళ్లురువ్వగా, వారిని చెదరగొట్టడానికి బాష్పవాయువును ప్రయోగించారు. 12 మందిని అరెస్టు చేశారు.

జలంధర్‌లో మూడుసార్లు పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. అనేకమార్లు లాఠీఛార్జీ చేశారు. ఒకచోట 16 మంది బ్యాంకు ఉద్యోగులు లాఠీల ప్రయోగంలో గాయపడ్డారు. వీరిలో ఇద్దరిపరిస్థితి ప్రమాదంగా ఉంది.

### ఫతేసింగ్ ప్రకటన

పంజాబీభాష మాట్లాడే ప్రాంతంతో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటుచేసే శాసనాన్ని పార్లమెంటు ఆమోదించిన అనంతరం, తాము ఇప్పటిమాదిరిగా రాజకీయాలలో ఎక్కువగా పాల్గొనబోమనీ, తాము యీ తీవ్ర రాజకీయ రంగంనుంచి రిటైర్ కాగలమనీ అకాలీనాయకుడు సంత్ ఫతేసింగ్ ప్రకటించారు. హిందూ, సిక్కు బిక్కతకు, బీదల అభివృద్ధికి తాము కృషిచేయగల మన్నారు.

పంజాబ్‌లో ప్రస్తుత అలర్లకు కారణం ముఖ్యమంత్రి రాంకిషన్, హోంమంత్రి శ్రీ దర్బారాసింగ్ అన్నారు.

### అమృత్‌సర్‌లో కర్ఫ్యూ ఉల్లంఘన

అమృత్‌సర్‌లో పరిస్థితి నిన్నటికన్నా నేడు క్షీణించింది. విద్యార్థులు జట్టు జట్టుగా గురుబజార్, కథాడబాయ్ సంత్‌సింగ్, మనామక్ మండి, వాఘిగేట్, గాగేట్ ప్రాంతాలలో ప్రవేశించి, కర్ఫ్యూను ఉల్లంఘించారు.

"గుంపులను చెదరగొట్టడానికి లాఠీలను, బాష్పవాయువును పోలీసులు 12 సార్లకన్నా ఎక్కువగా ప్రయోగించారు. చౌరస్తీ—అత్తరి, బాగ్‌జందాసింగ్, గంజయోరి ప్రాంతాలలో గృహదహన సంఘటనలు కొద్దిగా జరిగాయి

అధికారవర్గాలు చెప్పినదానినిబట్టి విద్యార్థులతో జరిగిన సంఘర్షణలో 17 మంది పోలీసులు గాయపడ్డారు. 12 మంది ప్రదర్శకులను కస్టడీలోనికి తీసుకున్నారు.

ఈ సాయంకాలం వీకటీపడేవరకూ పోలీసులపై విద్యార్థులు రాళ్లురువ్వారు.

అమృత్‌సర్‌లో పరిస్థితి నిన్నటికన్నా నేడు ఉద్రిక్తంగా ఉన్నదనీ, జనసంఘం కార్యకర్తలు అనేకచోట్ల నిప్పుటుత్తర్వులను ఉల్లంఘించారనీ, అయినప్పటికీ పరిస్థితి అదుపులోనే ఉన్నదనీ జిల్లామేజిస్ట్రేట్ తెలిపారు.

## అసెంబ్లీ హాలుముందు నిరాహారదీక్ష

### అగ్నికుల క్షత్రియ సంఘ నాయకులచే ముఖ్యమంత్రికి నోటీసు

హైదరాబాద్, మార్చి 13—ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ నాయకులు 5 గంటల 14 తేదీనుండి హైదరాబాద్‌లో అసెంబ్లీహాలు ముందు నిరాహార దీక్ష చేస్తామని ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి ముందుగా తెలియచేశారు. ఆ నోటీసులో "మధ్యప్రదేశ్ శాసనకులైన అగ్నికులక్షత్రియులు కొన్ని ప్రాంతాలలో ప్రస్తుతము ఎస్టీ రిజర్వేషన్ (షెడ్యూలు జాబితాలలో చేర్చబడ్డారని, ఆంధ్రప్రదేశ్‌లోని అగ్నికుల క్షత్రియులు దుస్థితిని పట్టి అన్ని విధాలా వెనుకబడి వుండుటచేత వారిని నిమ్నజాతుల జాబితాలో చేర్చవలసిందిగా ప్రభుత్వము వారిని కోరియున్నామని, ఇంతవరకు వారివద్దనుండి తగు సమాధానం రానందువల్ల ఇప్పుడు ఈ నిరాహార దీక్ష చేయవలసి వచ్చింది" అని పేర్కొన్నారు.

14 వ తేదీనుండి నిరాహార దీక్షలో పాల్గొనే వారు శ్రీయులు లు 1. బి. పి. గోపాలరాజు (కర్నూలు, ఆంధ్రప్రదేశ్ మత్స్య పారిశ్రామిక సంఘం), 2. వైకం సూర్యప్రకాశరావు (కర్నూలు, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన జాతుల సంఘం) 3. పడకుదిరి జగన్నాథరావు, ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ సంఘం, డైరెక్టరు, లక్ష్మీ ఫిల్మ్స్ లాబ్—ఆఫీసర్ మార్కెటింగ్ సొసైటీ, మెడిటేషన్) 4. చెన్నూ శ్రీపన్నారాయణ, (ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ సంఘం) 5. సంతోష్‌దాస్వామి, ఎడిటర్, 'నావికా'గారలు. వస్తున్నని అనుకుంటున్నారు.

# కలకత్తా ప్రాంతంలో ప్రశాంత పరిస్థితి

## వీధులలో యథాప్రకారం జనసంచారం

కలకత్తా, మార్చి 13 :

గత గురువారంనాడు పశ్చిమబంగ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన "బెంగాల్ బంద్" ఉద్యమం సదర్భంగా గమనార్హ సంఘటనలు కలకత్తా నగర, దాని శివార ప్రాంతాలలో రెండవ రోజుగా నేడు కూడా ప్రశాంత పరిస్థితి నెలకొని వున్నది.

రాష్ట్రంలోని మిగిలిన కల్లోలిత ప్రాంతాలలో కూడా పరిస్థితి ప్రశాంతంగానే వున్నట్లు వార్తలు వచ్చాయి.

నగరవీధులలో జనసంచారం పెరుగుతోంది. దుకాణాలు క్రమేపీ తెరుస్తున్నారు. హింసాకాండల భయంతో డ్రైవర్లు, కండక్టర్లు విధి నిర్వహణకు రానందువల్ల ట్రాములు బస్సులు మాత్రం అన్నిమార్గాలలోను నడుపడంలేదు.

తూర్పు, ఈశాన్య రైల్వేలలో రైళ్ళ రాకపోకల పరిస్థితి క్రమేపీ మెరుగుపడుతోంది. దూరప్రాంతపు రైళ్ళు నిర్ణీతవేళలో నడుస్తున్నాయి. లోకల్ రైళ్ళుమాత్రం ఏవో కొన్నిమాత్రం నడుస్తున్నాయి.

### ప్రతిపక్ష నాయకులతో సందా చర్చలు

కలకత్తా, మార్చి 13 : కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు కూడా రాష్ట్రమంత్రులతోను, ఉన్నతాధికారులతోను పశ్చిమబెంగాల్‌లోని పరిస్థితిని గురించి చర్చలు సాగించారు.

ఆ తర్వాత ఆయన ప్రతిపక్షనాయకులతో 'ఇన్ఫర్మేటివ్' లంచ్ పార్టీ ఇచ్చారు. అందులోనే పశ్చిమబెంగాల్ మంత్రివర్గ సభ్యులతో మంతనాలు జరిపారు.

కలకత్తాలోను, జిల్లాలలోను "మృతవీరుల దినం" సందర్భంగా నేటి సాయంకాలం జరుగనున్న ఊరేగింపులు ప్రశాంతంగా వుండాలని శ్రీ నందా ప్రతిపక్ష నాయకులకు విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది.

తాజాపరిస్థితిపై చర్చలు కొనసాగించేందుకుగాను శ్రీ నందా తిరిగి నేటి సాయంకాలం ప్రతిపక్షాల వారిని కలుసుకోగలరనుకొంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేకాందోళన సందర్భంగా అరెస్టయిన నాయకులను విడుదల చేయగల రనుకొంటున్నారు.

అఖిల భారత కాంగ్రెస్ కోశాధికారి శ్రీ అతుల్యఘోష్ నేడు దేశీయాంగమంత్రిని కలుసుకొని కొంతసేపు చర్చించారు.

—:o:—

## పారాదీప్ రేవుకు ప్రారంభోత్సవం

పారాదీప్, మార్చి 12: భారతదేశంలో కెల్లా అతి లోతైన పారాదీప్ రేవును నేటి సాయంత్రం ఒక ఉత్సవంలో యుగోస్లావ్ ప్రధాని శ్రీ టిటో లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ స్టాంబోలిక్ ఒడిస్సీ నొక్కగానే లోగోర్‌రేవు వెలుపల సముద్రంలో నేవున్న 'ఇన్ఫ్లేటేబుల్' అనే నూతన పారాదీప్ రేవులోకి వచ్చింది.

# 100 రూపాయల దొంగనోట్లు మారకం

## కొత్తపేట తాలూకాలో ఒకరి అరెస్టు

అంబాజీపేట, మార్చి 13 : కొత్తపేట తాలూకా ఉప్పలంక గ్రామంలో నిన్నటి రోజున గురజాల నారాయణరాజు వద్ద నుంచి 100 రూపాయల దొంగనోట్లు 14 [illegible] క్రైం బ్రాంచి సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. జగ్గారావు, కొత్తపేట ఇన్‌స్పెక్టరు శ్రీ కె. నిరంజన్‌రావు సహాయంతో స్వాధీనం చేసుకొని, నేరస్తుని అరెస్టు చేశారు. ఈ అరెస్టు క్రైంబ్రాంచి సి. ఐ. డి., ఎస్. పి. శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యాన జరిగింది.

దొంగనోట్లు చలామణి సాగిస్తున్నవారినిపట్టుకునే నిమిత్తం శ్రీ ఎం. వి. రెడ్డి, క్రైం బ్రాంచి సూపరింటెండెంట్‌గా ఒక ప్రత్యేక దళం పని చేస్తున్నారు.

నేరస్తుడు సూర్యనారాయణరాజు 2 దొంగనోట్లతో కొత్తపేటలో అరెస్టయినాడు. అనుమానంపై గురజాలలోని ఇతని ఇంటిని సోదా చేయగా మరి 12 దొంగనోట్లు దొరికినవి.

ఇరుకు పశ్చిమ గోదావరి కృష్ణాజిల్లాల నుంచి 5000 ఖర్చు రు. 11000 దొంగనోట్లను వారకానికి తెచ్చినట్లు పోలీసువారు చెప్పారు.

దొంగనోట్లు బి. రామారావు సంతకంతో వున్నప్పుడైజు చిన్నవిగా కాగితం పలచగాను, ముద్రణలో కచ్చితత్వం లేదా ఉన్నట్టు సి. ఐ. డి. అధికారులు చెప్పారు.

జనవరి 26న కొత్తపేట తాలూకా రావులపాలెంలో వందల రూపాయి నోట్లు ఆరు పట్టుబడిన సంగతి పాటకులకు విదితమే. అప్పట్లో అరెస్టయినవారు ఇం. పోలీసు కస్టడీలోనే ఉన్నారు.

క్రైం బ్రాంచి సి. ఐ. డి., డి. ఎస్. పి. శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో, ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. జగ్గారావు దర్యాప్తు చేస్తున్నారు.

(స్వ. వి)

—:o:—

## మిజో విద్రోహుల నిబ్బరం సడలింది

### చాలీహామ్ తూర్పుప్రాంత సేనాని వివరణ

షిల్లాంగ్, మార్చి 13—తూర్పు ప్రాంతం సేనాని మేజర్ జనరల్ ప్రేమ్‌చంద్, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలీహాను నేటిమధ్యాహ్నం కలుసుకుని, మిజో కొండల జిల్లాలో తాజా పరిస్థితిని వివరించారు.

మేజర్ జనరల్ ప్రేమ్‌చంద్ గత మూడు రోజులు ఆయిజాల్‌లోనే ఉన్నారు.

విద్రోహులపై చర్యలు మరుగున కొనసాగుతున్నాయనీ, వారిలో మనోస్థైర్యం పూర్తిగా దెబ్బతిని పోయిందని మేజర్ జనరల్ ప్రేమ్‌చంద్, శ్రీ చాలీహాన్‌కు చెప్పినట్లు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. ఆయిజాల్‌లో పరిస్థితులకు, మంచి నీరు, పారిశుద్ధ్యం వసతులకు కొన్ని చిక్కులు ఎదుర్కోవలసి వస్తున్నదని సేనాని వివరించారనీ, ప్రభుత్వం లక్షణం నీటి విషయమై శ్రద్ధ చూపుతున్నదనీ కూడా ఆయన చెప్పారు.

బర్మా సరిహద్దులోని ఛాంఫై, వైపుగాను నైరుతి దిశగా ఉన్న లంగ్లే వైపుగాను వెడుతున్న సైనిక దళాలు రేపు గమ్యస్థానాలను చేరవచ్చునని అనుకుంటున్నారు.

## వివిధ సమస్యలపై జాన్సన్‌తో చర్చ

### ప్రధాని ఇందిర వివరణ

న్యూఢిల్లీ, మార్చి 12: ప్రధాని ఇందిరాగాంధీ నేడిక్కడ పత్రికా రిపోర్టర్లతో తమ అమెరికా సందర్శనపై ప్రశ్నలకు జవాబిస్తూ, అధ్యక్షులు జాన్సన్‌తో చర్చలలో పరస్పరాభిప్రాయాల వివరణ జరగగలదనీ, ఆ సందర్భంలో భారత్‌కు సంబంధించిన విషయాలపై చర్చజరగటం సహజమేనని ఇందిర చెప్పారు.

అలసటను నివారించటంకోసం, అమెరికా మార్గమధ్యంలో పారిస్‌లో ఒకరోజు ఆగగలమని శ్రీమతి గాంధి అన్నారు. తిరుగుప్రయాణంలో మాస్కో విమానాశ్రయంమీదుగా రాగలమని, అక్కడనోనియట్ నాయకులతో 'కొంత సంభాషణలు జరుగవచ్చునని /ఆ చెప్పారు.

[illegible] ప్రశ్న వర్తలు మీకు సంతృప్తి [illegible] ప్రశ్నకు జవాబిస్తూ [illegible] చెప్పడం చెందటం చాలా కష్టతరమైనదనీ, అయితే [illegible] సంతృప్తి చెందేరకం కా[illegible] ఇందిర అన్నారు. ఉపసంహరణ [illegible] ధించినంతవరకూ, వాటిని మనం [illegible] చెయ్యటం జరిగినా, ఇంకా చాలా చెయ్యాలనే వీలు వున్నదనీ, అదంతా జరిగితీరాల్సిందని తాము నమ్ముతున్నామనీ ప్రధాని చెప్పారు.

విబంధరాజ్యాల మహాసభ ఏర్పాటు చెయ్య



ప్రముఖ సితార్ విద్వాంసుడు శ్రీ ర. శంకర్ ఈ నెల 5 వ తేదీన హైదరాబాద్‌లో రవీంద్ర భారతిలో సితార్ కచేరి జరిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ సహకార శాఖవారు ఏర్పాటు చేశారు.

# కలకత్తాలో పోలీసు కాల్పులు

## 3 చోట్ల బాంబులతో దుండగుల దాడి: సహాన్ ఫ్లాగ్ స్టేషన్ దగ్ధం

కలకత్తా, మార్చి 12:

ఉత్తర కలకత్తాలో గిరీష్ అవెన్యూ వద్ద కాపలాఉన్న పోలీసులను, సైనికులను దుండగులు నేటి రాత్రి 10 గంటలకు బాంబులతో ఎదుర్కొన్నందువల్ల పోలీసులు కాల్పులు జరిపారు. అదే సమయంలో మధ్య కలకత్తాలో జెలియాఘాటా ప్రాంతంలో ప్రదర్శకులు బాంబులతో ఒక పోలీసు వాన్‌పై దాడిచేయగా అక్కడ కూడా పోలీసులు కాల్పులు జరిపారు.

అంతకుముందు రాత్రి 8 గంటల సమయంలో దక్షిణకలకత్తాలో గార్డెన్‌రీచ్ ప్రాంతంలోని బందా—బుర్టోల్లా వద్ద కాపలా ఉన్న పోలీసుబృందంపై ప్రదర్శకులు బాంబులు విసరగా, పోలీసులు రెండుదఫాలు కాల్పులు జరిపి, వారిని చెదరగొట్టారు. ఈ సందర్భంగా ఆ తర్వాత 8 మందిని అరెస్టు చేశారు.

కొద్దిగా దీనికటివద్ద తర్వాత బారక్‌పూర్ ప్రాంతంలోని పనిహాటి రెలిపోర్ ఎస్టేట్‌పై కూడా ప్రదర్శకులు బాంబులతో దాడి చేశారు. ఈ కార్యాలయానికి సమీపంగాఉన్న ఒక సంస్థతాలూకు సాయుధ కాపలాదారు తనవద్దనున్న తుపాకిని ప్రేలుచేతో, గుండు చెదిరిపోయింది. ఎస్టేటంతకి పెద్దనష్టం కలుగలేదు. ఈ సందర్భంగా ఎంతమంది గాయపడ్డారో వెంటనే తెలియలేదు.

సీల్దా—డైమండ్ హార్బర్‌లైన్‌లో ఉన్న సహన్‌ఫ్లాగ్ రైల్వేస్టేషన్‌ను నేడు తెల్లవారగట్ల దుండగులు కొంతమంది పూర్తిగా తగలబెట్టారు.

హావురాకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుర్‌గావియా రైల్వేస్టేషన్‌లో ఒక మొదటి తరగతి పెట్టెకు నేటి ఉదయం నిప్పు ముట్టించారు. మంటలను ఆర్పి, ఆ బోగీని బర్నాన్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారు. కమర్‌గాచి రైల్వేస్టేషన్ అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్ కార్యాలయంపై దాడిచేసి కొన్ని కాగితాలను తగులబెట్టారు. బందేల్—కాట్వా పాసెంజర్‌లోని దుమర్హట్ స్టేషన్‌పై 30 మంది దాడిచేసి కొన్ని కాగితాలను, బుకింగ్ ఆఫీసులోని టిక్కెట్లను తగులబెట్టారు. ఒక రైల్వే ఉద్యోగిని కొట్టారు. పోలీసులు రావడంతో దుండగులు పారిపోయారు.

కలకత్తాలో సహపూర్ పోస్టాఫీసుముందు కొన్ని తపాలా సంచులను దుండగులు తగులబెట్టారు. అయితే వెంటనే తపాలా ఉద్యోగులు యీ మంటలను ఆర్పివేశారు.

24 పరగణాలు, హుగ్లీ, హావురా, బర్డ్వాన్ జిల్లాలలో పోలీసులకు సహాయంగా యింకా సైనికులు ఉన్నారు. హావురా, బర్డ్వాన్ జిల్లాలలో సంఘటనలు జరిగినట్లు వార్తలు ఏమీ రాలేదు.

### 300 మంది అరెస్టు

రిష్రా, కొన్నాగర్, బైద్యాబతి, హిందూమోటార్ ప్రాంతాలలో గత రెండురోజులుగా జరిగిన అల్లర్లు సందర్భంగా నేడు మూడు వందలమందికిపైగా అరెస్టు చేశారు.

### దర్వాన్ల హత్య

24 పరగణాల జిల్లాలోని సోద్‌పేలో నేడు దుండగులు కొందరు ఒక వ్రత్తి మిల్లుపై దాడిజరిపి, ఇద్దరు కాపలాదార్లను కత్తితో పొడిచి చంపివేశారు. మరొక ముగ్గురు కార్మికులను గాయపరిచారు.

మొత్తం వెయ్యిమంది మిల్లుపై దాడి చేశారని, ఒక గోడౌనుకు వారు నిప్పు పెట్టిన కారణంగా 7500 రూపాయల విలువైన ఆస్తి నష్టం కలిగిందని, నేటిరాత్రి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చేసిన పత్రికా ప్రకటన తెలుపుతున్నది.


## ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక పరాభవ సంవత్సర పంచాంగము వెలువడింది. వెల 75 పైసలు. బుక్‌పోస్టు ద్వారా పంపుటకు రూ. 1-10 లు పంపవలెను.

మేనేజర్,
ఆంధ్రపత్రిక

### పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

[illegible] ఏమి ఒరుగబోవుచున్నది, మీపరిస్థితి సహకార్యము గురించి మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు నచ్చినదగు ఒకపుష్పము పేరునూ, మీరువ్రాయుటతోడి, వేళ్ళపరము అనునూ, పరిణామ చిరునామాయునూ వెంటనే వ్రాసివంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్యగణితము మూలంగా మేముగుణించి, మీకు కాబ్బ వ్రాసి తెలిపగలము 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వివాహపరము లో మీకు జయముకలుగునో, ఉద్యోగ విషయములో మంచిపెద్దలు, మార్పులు, ఆరోగ్యవిషయం, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖం, సంతానం, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మికద్రవ్యలాభ మొదలగువానిగురించిస్పష్టంగా మానవారీగా వ్రాసి రు. 1.25 పైసలకు మాత్రము వి.పి.గా పంపగలం. (వి.పి బిల్లులు ప్రత్యేకం). దుష్ఫలితములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మావూరిపైన పంపబడును. మేమువంపిన భోగట్టా మీకుతృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. ఉర్దూము ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DEV DUTT SHASTRI. Raj Jyothishi (A.P.) P.o. Beas (Amritsar)







# 10 వేల టన్నుల బియ్యం విరాళం

### భారత్‌కు జపాన్ సహాయం

టోక్యో, మార్చి 13—సుమారు 20 లక్షల డాలర్లు విలువచేసే 10 వేల టన్నుల బియ్యం, 8 వేల టన్నుల రసాయనికఎరువుల వచ్చే ఏప్రిల్‌లోగా భారత్‌కు జపాన్ నుంచి విరాళంగా లభించగలవని ఢిల్లీలోని జపాన్ రాయబారి శ్రీ డి. ఇటగాకి నిన్న రాత్రి ఇక్కడ విలేకరులకు చెప్పారు.

భారత దేశానికి అవసరమైన మరి కొన్ని రసాయనిక ఎరువుల కర్మాగారాలు, నౌకా నిర్మాణ సంస్థలు నెలకొల్పటంలో సహకరించేందుకు జపాన్ సంసిద్ధంగా ఉన్నదనీ, కూడా ఆయన తెల్పారు.

భారత—జపాన్ దేశాలు ఇప్పటికే నన్ని హితంగా ఉన్నాయనీ, సమితిలోనూ, నిరాయుధీకరణ సమస్యపైన అవి మరింత సన్నిహితంగా కృషి చేయవచ్చునని శ్రీ ఇటగాకి అన్నారు.

# శాంతి పునరుద్ధరణకు కృషి: నందా ప్రకటన

కలకత్తా, మార్చి 12:

పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితిని ప్రశాంత పరచటానికి, తాము చేయగలిగిన సమంజసమైన కృషి యావత్తు చేస్తామనీ, శాంతియుత పరిస్థితి ఏర్పడేందుకు చేయదగినదంతా చేసిందాకా తాము కలకత్తా విడిచివెళ్ళమనీ, దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేటిరాత్రి యిక్కడి చెప్పారు.

పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రస్తుత ప్రతిష్టంభనను పరిష్కరించటానికి చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తున్న ఈ తరుణంలో, కలకత్తాలో యిప్పుడు అమలులోవున్న 144 వ సెక్షన్‌ను ధిక్కరించి, 'అమరవీరుల దినోత్సవం' సందర్భంగా జరపదలచిన సంతాపసూచకమైన ఉరేగింపును జరపవలదని ఆయన వామపక్షాలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో ప్రశాంతత పునరుద్ధరణ ఎలాజరపబడుతున్నారని ప్రశ్నించగా, తమ పథకాలను వివరించేందుకు రేపటివరకూ వ్యవధి కావాలని శ్రీ నందా అన్నారు. నేడు తాము రాష్ట్ర వామపక్ష పార్లమెంటు సభ్యులతోను, రాష్ట్రప్రభుత్వంతోను, కాంగ్రెస్ వాయకులతోను, వార్తాపత్రికల సంపాదకులతోను, రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులతోనూ జరిపిన సంభాషణలలో రాష్ట్ర శాసనసభ శాంతియుతంగా పని చేసేందుకు అవసరమైన మార్గాలను కనుగొనాలనే విషయం స్పష్టమైనదని ఆయన చెప్పారు.

చాలినంతగా ఉత్పత్తి జరగక దేశం బాధపడుతున్నదనీ, అందువల్ల ఉత్పత్తికీ, సంపాదనకు నష్టకరమైన రూపంలో నిరసన ప్రకటన జరుగరాదనీ, తాము ప్రజలకు విజ్ఞప్తి చేయదలిచామని శ్రీ నందా అన్నారు.

శాంతియుతంగా ప్రజలు తెల్పే నిరసనకు, ప్రభుత్వమూ, తత్సంబంధమైన యితర శక్తులూ ఆడ్డుతగలరాదనీ, అటూతే ఆ నిరసన యితరులను వత్తిడి చేయటంగా మారి, హింసాయుత సంఘటనలు సంభవించి, ఆస్తులు ధ్వంసమై, ప్రాణాలకు నష్టం కలుగుతుందనే భయం ప్రజలలో కలిగినప్పుడు, ప్రభుత్వం బాధ్యత ఏమిటో నుస్పష్టమేనని దేశీయాంగ మంత్రి చెప్పారు.

"మీ కోపాన్ని, నిరసనను, కష్టాలను శాంతియుతంగా ప్రకటించండిగాని యిది మార్గంకాదు. హింసాచర్యల నిరోధంలో అందరూ సాయపడవలసి వున్నదని నేను భావిస్తున్నాను" అని ఆయన అన్నారు.

తాము ఎవర్నీ నిందించటంగాని, ఎలా కల్పించాలన్న ప్రారంభించినవారిని గురించి ప్రస్తావించటంగాని చేయదలచలేదని శ్రీ నందా చెప్పారు.

ఒక విలేఖరి: "తాము ఆయా పనులను కొనసాగిస్తామని అతివాద కమ్యూనిస్టులు ప్రకటించినట్లు, మీరు యీవరకే పార్లమెంటులో ప్రకటించారుగదా ?"

శ్రీ నందా: "సరాలంలోనూ, రాష్ట్రంలోనూ శాంతియుతమైన, సుస్థిరమైన ప్రశాంతమైన జీవితం ఉండాలని కోరుతున్నాముగనుక, గతాన్ని నేను మర్చిపోతున్నాను. మరిన్ని తప్పులు జరిగి, మరింత హాని కలుగకుండా చూసేందుకుగాను అవసరమైన చర్యలు కనుగొనేందుకు ప్రయత్నిస్తాం."

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ప్రతిపక్ష నాయకులను కలుసుకొనడానికి సిద్ధంగా వున్నారా అని ప్రశ్నించగా, వివిధ అవకాశాల గురించి చర్చిస్తున్నామని శ్రీ నందా చెప్పారు. ఖచ్చితమైన పరిష్కారం కనుగొనటం యింతవరకూ సాధ్యపడలేదని, రేపటికి సాధ్యపడవచ్చునని శ్రీ నందా జవాబిచ్చారు.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం కూడా ఈ పత్రికా విలేకరుల సమావేశానికి హాజరైనారు.

# రాష్ట్రంలో 857 హత్యలు

### పోలీస్ శాఖ మంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 11: గత సంవత్సరం రాష్ట్రంలో జరిగిన నేరాల వివరాలను ఇస్తూ అంతరంగిక శాఖ మంత్రి మీర్ అహ్మదాలీఖాన్ శాసనసభలో పోలీస్ బడ్జెట్ పద్దు ప్రతిపాదిస్తూ ఇలా చెప్పారు: 1964లో 820 హత్యలు జరుగగా, 1965 లో 897 జరిగాయి. అంటే 9.39 శాతం (77 హత్యలు) ఎక్కువయ్యాయి. 1964లో 84 బందిపోటులు నివేదించబడగా, 1965లో 55 కేసులు నివేదించబడినాయి. అంటే ఈ శీర్షిక క్రింద జరిగిన నేరాలు 34.52 శాతం (29 కేసులు) తగ్గాయన్నమాట. 1964లో 157 దోపిడి కేసులు నివేదించబడగా, 1965 లో 94 కేసులు నివేదించబడినాయి. అంటే ఈశీర్షిక క్రింద జరిగిన నేరాలు 40.13 శాతం (63 కేసులు) తగ్గాయన్నమాట.

1964లో 5727 కన్నపు దొంగతనాల కేసులు నివేదించబడగా 1965 లో 5084 కేసులు నివేదించబడినాయి. అంటే ఈ శీర్షిక క్రింద నేరాలు 11.22 శాతం (643 కేసులు) తగ్గాయన్నమాట. 1964 లో 10,064 మామూలు దొంగతనాల కేసులు నివేదించబడగా 1965 లో 8791 కేసులు నివేదించబడినాయి. అంటే 1965 లో మామూలు దొంగతనాలు 12.65 శాతం (1273 కేసులు) తగ్గినట్లు నమోదు చేయడం జరిగింది.

# సైన్యానికి సుకర్నో లొంగుబాటు

టోక్యో, మార్చి 12: ప్రజలు ఎంతో ఆశపడే భారాన్ని జనరల్ సుహార్తోకు అప్పగించినట్లు యీ చర్చలలో సుకర్నో సైన్యానికి లొంగిపోయినట్లు ఇక్కడకు [illegible] తెలుస్తోంది.

[illegible] సుకర్నో, విదేశాంగమంత్రి, [illegible] యీ బోగోర్‌లోని అధ్యక్షుని [illegible] సైన్యం "సంరక్షణ"లో [illegible] మనిలాలోని ఫిలిప్పైన్స్ విదేశాంగ కార్యాలయవర్గాలు అంటున్నారు.

పార్లమెంటు సైన్యం చర్యతీసికొన్నట్లు నిన్న జకార్తాలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో శ్రీ సుకర్నో తెలిపినట్లు తెలుస్తోంది.

మంత్రివర్గ సమావేశాన్ని ఆయన రద్దుచేసి, విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియోతో కలసి జకార్తాకు సమీపాన్న దూరంలో బోగోర్‌లోగల తమ భవనానికి ఆయన వెళ్లిపోయారనీ, ఆ సమయం ఆ భవనాన్ని సైనికులు ఆక్రమించుకొని ఉన్నారనీ కూడా తెలుస్తోంది.

జపాన్ అధికారపక్షమైన లిబరల్ డెమొక్రాటిక్‌పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ సోజికో కవాషిమా పత్రికలవారితో మాట్లాడుతూ, రాజకీయరంగంనుంచి శ్రీ సుకర్నో వైదొలగారనీ, ఆయన అధికారాలు ఏమీ లేకుండా నామమాత్రపు అధ్యక్షుడుగా ఉండగలరనీ తాము భావిస్తున్నట్లు చెప్పారు.

### సుకర్నోకు సైన్యం శ్రీముఖం

సింగపూర్: విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియోపై వివరణ జరపాలని అధ్యక్షుడు సుకర్నోను ఇండోనీసియా సైనిక కమాండరు కోరారని, 'స్వతంత్ర ఇండోనీసియా' రేడియో ప్రసారం చేసింది.

ఈనెల 9 వ తేదీన సుకర్నోకు కమాండర్లు ఒక శ్రీముఖాన్ని అందజేశారనీ, దానిలో చైనా, సుబాంద్రియోలు కావాలో, ఇండోనీసియా ప్రజలు, సైన్యం కావాలో తేల్చుకోవలసిందని సుకర్నోను కోరారని యీ ప్రకటనలో పేర్కొన్నారు.

అక్టోబర్ విప్లవంలో పాల్గొంటున్నట్లు చెప్పుతున్న సైనికట్రిబ్యూనల్ డాక్టర్ సుబాంద్రియోను కూడా విచారణ చేయాలని వీరు కోరారు.

### సుహార్తో విధాన ప్రకటన

శ్రీ సుకర్నోనుండి అధికారాన్ని కైవసం చేసుకొన్న లెఫ్టినెంట్ జనరల్ సుహార్తో నేడు ఒక ప్రకటన చేస్తూ, ఇండోనీసియా వామపక్ష విధానాన్ని అవలంబించబడదనీ, మరి వాదంవైపు మొగ్గే అలోచనలు ఏవీ లేవనీ, దీనిని వ్యతిరేకించేవారి పట్లనైనా అణచివేస్తామనీ ప్రకటించారు.

విప్లవం వామపక్ష విధానానికి కారణంవల్ల తమకు సంతోషం వామపక్షానికి తీసుకువెళ్లబడుతోందని కూడా శ్రీ సుహార్తో చెప్పినట్లు జకార్తా రేడియో ప్రకటించింది.

శ్రీ సుకర్నో తమ అధికారాలు నన్నటికీ శ్రీ సుహార్తోకు అప్పగించారు. కనీ అయన అధ్యక్షపదవిలోనే ఉన్నారు. సుహార్తో జారీ చేసే ఉత్తర్వులన్నీ సుకర్నోపేరనే జారీ అవుతున్నాయి.

నేడు రాష్ట్రపతి భవనాన్ని, కమ్యూనిస్టు అనుకూల మంత్రులను సైన్యం స్వాధీనపరచుకున్నట్లు విశ్వసనీయవర్గాలద్వారా తెలిసింది.

నేడు రాష్ట్రపతి భవనంలో శ్రీ సుకర్నో [illegible] సుహార్తో, నేటి క్షేమసమయంలో [illegible] నేడు [illegible] ప్రకటించారు.

# రోడ్డు రవాణాను రైల్వే దెబ్బతీయదు

### పారిశ్రామికవేత్తలకు పాటిల్ హామీ

న్యూఢిల్లీ, మార్చి 13:

రవాణారంగంలో రైల్వేలు దాష్టికపాత్ర వహించడం లేదని, రోడ్డు రవాణా పరిశ్రమలో రైల్వేలు సామాన్య భాగస్వాములుగా వున్నాయని, రైల్వేలమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ యివాళ పారిశ్రామికులను హామీఇచ్చారు.

భారత వాణిజ్య, పారిశ్రామిక మండలి సమ్యుక్త 39 వ వార్షిక మహాసభ రెండవరోజు సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్ పై విధంగా హామీ ఇచ్చారు.

శ్రీ బాబూభాయ్ ఎం. చినాయ్ (ఎం. పి) రవాణా విధానంపై ఒక తీర్మానం ప్రతిపాదిస్తూ రైల్వేలు, రోడ్డు రవాణా పోటీ భయాన్ని విడనాడాలని, రైల్వేలనుంచి రవాణా రోడ్డుకు తరలి పోకుండా నిరోధించే దృష్టితో విధానాలు రూపొందించాలని కోరారు.

శ్రీ పాటిల్ ఈ విమర్శకు సమాధానమిస్తూ రైల్వేలకు రోడ్డు రవాణాకు మధ్య వైరం లేదని అన్నారు. అయితే స్వేచ్ఛా పరంగానే, సుభుత్వ రంగానికి మధ్య ద్వేష రహితమైన పోటీ వుండాలని అన్నారు.

పోటీ పట్ల తనకు విశ్వాసం వుందని శ్రీ పాటిల్ అన్నారు. పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వ రంగంలో మాత్రమేగాక, ఎగుమతి పోర్టులతో పోటీ చేయాలని శ్రీ పాటిల్ ఉద్బోధించారు. అమెరికా మినహా యిస్తే, ప్రపంచంలో రైల్వేలకు ప్రత్యామ్నాయ రీతిగా, భారతలో పలు అవరికారాలే కూడా రైల్వేలకు ఎక్కువ లాభాలు యిస్తున్నాయని శ్రీ పాటిల్ వివరించారు.

రైల్వేలు ఏటా దగుమతి చేసుకునే విదేశీ వస్తువులు సుమారు 320 కోట్ల నుంచి, రూ. 280 కోట్లకు తగ్గించుకోవడంద్వారా ఆదాయ ప్రయోజనాలు అన్నారు.

రైల్వేలు పారదర్శకంగా వ్యవహరించడానికి, ప్రజాభిప్రాయం ఆలోపించారు. రైల్వే కన్సల్టేటివ్ విధాన, పరిశ్రమల ఆంధ్రపరచి అమలుపరచాలని వారు కోరారు.

రైల్వేలు సమర్థంగా తగ్గించినందున, కొన్నిచోట్ల పోటీలో పాల్గొన్నట్లు అవుతుందని శ్రీ పాటిల్ తెల్పారు. బొగ్గు, పెట్రోలియం, వ్యాగన్ పంపిణీలో పక్షపాతం చూపుతున్నారని మంత్రి తెల్పారు.

రైల్వే ఆదాయాన్ని పెంచే చిట్కాలను శ్రీ పాటిల్ ప్రస్తావించారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి ఉద్యోగాన్ని బట్టి [illegible] రోడ్డురవాణా పన్నులు [illegible].

# ఎయిడెడ్ స్కూళ్లలో రుసుములపై పరిమితి

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక) హైదరాబాద్, మార్చి 13:

ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులవద్దనుంచి అవసరమైన రుసుములు వసూలు చేయకుండా నిర్బంధాలు విధించేందుకు త్వరలోనే రాష్ట్రప్రభుత్వం ఒక చట్టం చేయనున్నదని, విద్యాశాఖ మంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

[illegible] రుసుములు [illegible] మంత్రి [illegible]

# "ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధమే"

కలకత్తా, మార్చి 11: [illegible] నేడు [illegible] రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా వున్నదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడిక్కడ ప్రకటించారు.

# సైగాన్‌లో విద్రోహ చర్యలు

### ఏడుగురికి గాయాలు

సైగాన్, మార్చి 13: సైగాన్ వెలుపల మందుగుండు సామానుతోవున్న మూడు వాహనాలలో పేలుడు సంభవించి అని మునిగిపోయాయి. సైగాన్‌లో విద్రోహులు నేడొక అమెరికన్ బ్యాంకుపై చేరిబాంబు విసిరారు. తత్ఫలితంగా ఏడుగురు గాయపడ్డారు. గాయపడినవారిలో నలుగురు అమెరికన్లు.

350 టన్నుల మందుగుండు సామగ్రిగల యీ వాహనాలు ఒక వంతెన సమీపంలో రక్షణ దళాల కాపలాలో వున్నవని మిలిటరీ అధికారులు చెప్పారు.

—:o:—

# అదనంగా 1.20 లక్షల టన్నుల గోధుమలు

ఈ మార్చి నెలనుంచి, 1.20 లక్షల టన్నుల గోధుమలను బెంగాలీకు, కేంద్రం అదనంగా కేటాయించినదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

రాష్ట్రానికి విద్యుం యితోధికంగా యివ్వగలరా అని ప్రశ్నించగా, "అదనంగా గోధుమలు యివ్వగలం" అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

### నందా విజ్ఞప్తికి పామపక్షాల సంఘటన తిరస్కృతి

అనుబంధపరులదిరోత్సవ సందర్భంగా మార్చి 13వ తేదీ అదివారంనాడు రాష్ట్రవ్యాప్తంగా నిశ్శబ్దంగా పూరేగింపులు జరుపబడినందున తాత్కాలికమైన పక్షాల సమ్యక్సంఘటన నేటి రాత్రి ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

కేంద్ర కలకత్తాలోని రాజా సుబోధ్ మల్లిక్ చౌక్ ముందు సమావేశాన్ని అధ్యక్షత వహించి విశ్వాసంగా పూరేగింపు జరుపకుండా జరుగుతుందని, దాని వల్ల [illegible]

# బారత విమానంపై విద్రోహ చర్య పార్తి

### ఆచూకీ తెలియదని సంస్థ అధికారుల ప్రకటన

[illegible] మార్చి 13—రాగల కొద్ది రోజులలో [illegible] విద్రోహ చర్యలు [illegible] ఆచూకీ [illegible] ఇంకా [illegible]

# టివియస్ వారిచే అమ్మబడతాయి

## -ఇవి దీర్ఘకాల పరీక్ష చేయబడిన ఆటో విడిభాగాలు

ప్రత్యక్షంగా ఉపయోగంలో నిజమగలవని నిరూపించ బడిన వాటినే టివియస్ వారు అమ్మతారని మోటారు, బస్ వ్యవహార దారులకు తెలుసు. మీ నిర్వహణ ఖర్చులను తగ్గించుకోండి; తాగా పరీక్ష చేయబడి రుజువైన వారు అమ్మే విడిభాగాలు ఇతర బ్రాండు వాటికంటె రాలా ఎక్కువగా వారు అమ్మే విశిష్టమైన విడిభాగాలను ఉపయోగించండి.

టివియస్ వారు అమ్మే నమ్మకమైన విడిభాగాలు:




టి. వి. సుంద్రం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మదురై • తేని • తిరునల్వేలి • పుదుక్కోట్టై • శివగంగై • రామనాథపురం • త్రివేంద్రపురం

సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు • బెంగళూరు • సికింద్రాబాద్ (A.P.)

మద్రాస్ ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు • బెంగళూరు

# ఎవరు నాస్తికుడు ఎవరు ఆస్తికుడు

విజయవాడ, మార్చి 9 : ఎవరు ఆస్తికుడు ? ఎవరు నాస్తికుడు అనే విషయాన్ని మొన్న సాయంకాలం యిక్కడ లబ్బీపేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామి : రి ఆలయంలో శ్రీ శృంగేరీ శారదాపీఠాధిష్ఠితులు జగద్గురు శ్రీ శంకరాచార్య శ్రీమదభినవ విద్యాతీర్థస్వామి వారు తమ రాత్రివూజాదికములకు పూర్వం ప్రసంగించిన సభలో వివరణ చేశారు.

ఇంద్రియానికి గోచరం, అనుభవం కాని దంతా మిథ్య అనేవాడు నాస్తికుడు. పుణ్య ఫలాన్ని పాపఫలాన్ని నమ్మనివాడు నాస్తికుడు భగవంతునిలో విశ్వాసంలేని డు నాస్తికుడు. అని ఆయన స్పష్టం చేశాడు.

శ్రీ స్వామివారు తమ ప్రసంగంలో "మన సిద్ధాంతం ప్రకారం వేదములు అనాది. లౌకిక దృష్టాంతం ప్రకారం వేదములు అనాది. భగవంతుడే వేదపురుషుడు. మూడ లోకాలకు నిత్యమైన, సత్యమైన ధర్మాలు ఏర్పరిచాడు. అలాకాక ఎవరిధర్మం వారు ఏర్పరచుకుంటే, దొంగలంతా ఒక శాసనం చేసుకుంటారు. [illegible] శాసనం చేయక [illegible]రు. ఎవరి శాసనాన్ని వారు అతిక్రమించకపోవచ్చు. కాని ఉభయులకు అది ఎంతో హానికరం. అందువల్ల అది ధర్మం కాదు. కాని భగవంతుడు సర్వజ్ఞేశ్వరుడు. సర్వ ప్రాణికోటిని రక్షించవలసిన బాధ్యత ఆయను యుండువుంది. అందువల్ల ఏది ధర్మమో ఏది అధర్మమో చెప్పగల యోగ్యత, సామర్థ్యం ఆయనకే వుంది. ఆ ధర్మాలను చెప్పేవి వేదములు" అని ముగించారు.

—:o:—

## ఆయుర్వేదం అభివృద్ధి ఆవశ్యకత

### శ్రీ తెన్నేటి అభిభాషణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6: "ఆయుర్వేదం చదివే విద్యార్థులు పాటం చెప్పే ఉపాధ్యాయులు, శాసన నిర్వహించే పాలకులు దాని యందు సంపూర్ణమైన విశ్వాసం ఉంచి శ్రద్ధాధ్యానములతో ధైర్యస్థైర్యములతో ఉద్యమవ్యాప్తికి పని చేస్తే, దాని వెలుగు మరుదుకు మళ్లీ వస్తుంది. ఆయుర్వేదానికి, యునానీకి, వాటిలో విశ్వాసం ఉన్నవారినే పిడిగ, డైరెక్టర్‌గా వెయ్యాలి. ఆయుర్వేద కళాశాలకు, మరో భవనం ఏర్పాటు చేయాలి" అని శ్రీ తెన్నేటి విశ్వనాథం మొన్న రాత్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

ప్రధాన అధ్యాపకులు శ్రీ సి. కె. దివాకరన్ స్వాగతమిచ్చారు. విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ ఎమ్. వెంకోబాశర్మ, వార్షిక నివేదికను చదివారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ స్వరాజ్యం వచ్చాక దేశీయ సంస్కృతికి విద్యలకు, మరల ఒక వెలుగు రావలసివున్నదనీ ఆయుర్వేద ఆయుస్సు వృద్ధి చేసే విద్య అనీ, పాశ్చాత్య వైద్యానికి చేసే కేటాయింపులో కొంతైనా అయుర్వేదానికి చేస్తే ఇది తొల్లింటి వైభవానికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ శాఖను పాశ్చాత్య వైద్యంలో, సమ్ముఖం గల వారికి అంటగడితే దీని యెడ వారికి శ్రద్ధ ఉండదనీ అందువల్ల ఈ వైద్యంలో విశ్వాసం గలిగిన వారినే ఈ శాఖ డైరెక్టరుగా వేయాలని సూచించారు. ఈ కళాశాల భవనాలకు రెండేండ్ల క్రితం 15 లక్షలు బడ్జెటులో కేటాయించినా, చివరకు భవనాల నిర్మాణం జరగలేదని దేశీయ విద్యవేదల ఇంత అలక్ష్యం కూడదనీ తెలిపారు. వేదములు, ఉపనిషత్తులు ఆయుర్వేదము మన సంస్కృతి జనకులని వాటిని పోషించటం జాతీయ ప్రభుత్వధర్మం అని పేర్కొన్నారు. శ్రీ రామానుజస్వామి ప్రభృతులు ఈ ఉద్యమానికి చేస్తున్న సేవను ప్రశంసించారు.

వినోద, నాటక ప్రదర్శనములతో సభ ముగిసింది.

—:o:—

## ఉన్నిపరిశ్రమ అభివృద్ధి

### ఎగుమతులు అధికం చేయుటకు సహకార సంఘ ప్రతినిధి సూచనలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6: విదేశ మార్కెటులో, తరగి పట్టి పన్నులు పెరుగుల ప్రముఖ స్థానాన్ని ఆక్రమించుటకు తగిలిగా ఉన్న పరిస్థితి లభ్యతకి సాధనలు [illegible] గాని, ఒక నిపుణుల సంస్థాన్ ఏర్పాటు చేయటం అవసరం అని, హైదరాబాద్ ఉన్నిపరిశ్రమ కేంద్ర సహకార సంఘం ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

గుంటూరు, నెల్లూరు, మరికొన్ని ప్రదేశాల్లో పత్తి పన్నుల పెరగటం వలన ఉన్ని పరిశ్రమ [illegible] కోరు పాలు 8.40 ధరలో 9.00 విజయవాడ 10.35 [illegible]

### హైదరాబాద్-బి

[illegible]
వికారాబాద్ 322.6 మి
సా. 5.30 [illegible] 9.30 [illegible]

[illegible]
ఉ. 6.30 ఎ వెలి 8.00 ఎ వెలి
మ. 12.30 ఎ వెలి 2.10 డి. శేషగిరి రావు
సా. 5.30 ఎ వెలి 7.15 ఎ వెలి 8.30 డి. శేషగిరిరావు 9.30 ఎ వెలి 10.35 మ. గణ మరు.

### విజయవాడ

357.1 మి

ఉ. 6.30 పండోలారం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 డి. శేషగిరిరావు 7.45 నరోజ 8.15 సంగీత 8.30 : జయవాణి

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 2.01 సుమ సంగీత 2.10 ఉర్దూలో వార్తలు 2.20 సితార్.

సా. 5.30 స్థానిక ప్రసారాలు 5.35 విజయవాడకి 6.15 ప్రసారాలు వార్తలు 6.30 గ్రామస్థుల చేరేయా గోష్ఠి 7.15 తీర్థ 7.30 తెలుగు వార్తా వివరాలు 7.45 తెలుగులో వ్రాయటం 8.00 వీరు కోరిన పాటలు 8.40 ధ్వని 9.00 విజయవాడ 10.35 [illegible]

### హైదరాబాద్-బి

[illegible]
వికారాబాద్ 322.6 మి
సా. 5.30 [illegible] 9.30 [illegible]

[illegible]
ఉ. 6.30 ఎ వెలి 8.00 ఎ వెలి
మ. 12.30 ఎ వెలి 2.10 డి. శేషగిరి రావు
సా. 5.30 ఎ వెలి 7.15 ఎ వెలి 8.30 డి. శేషగిరిరావు 9.30 ఎ వెలి 10.35 మ. గణ మరు.

### విజయవాడ

357.1 మి

ఉ. 6.30 పండోలారం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 సంగీత జ్ఞాన 7.45 నేపథ్య 8.30 బి. రామకృష్ణశాస్త్రి

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి

సా. 5.30 స్థానిక ప్రసారాలు 5.35 స్టాటిక్ ప్రసారాలు 5.35 లలిత సంగీతం 6.05 వాద్య బృందం 6.25 ప్రస్తుతాంశం 7.15 తీర్థ 7.25 ముఖ్య ప్రసారాలు 7.30 తెలుగు వార్తా వివరాలు 7.45 తెలుగు సంగీతం 8.00 ఉభయ కుశలోపరి 8.15 హిందీలో కార్యక్రమం 8.45 వాద్య సంగీతం 9.30 సంగీత వాటిక 10.35 జ్ఞాన మరు.

### మద్రాస్-ఎ

416.7 మి

ఉ. 6.00 పండోలారం 6.05 భక్తి బి. ఎ. రామమూర్తి 6.45 భక్తిప్రాబల్యతో 7.00 సంగీత మంజరి 7.30 సంగీత [illegible] 8.15 తిరుప్పావై యూనిక్ 9.00 సి. ఎస్. రాజలక్ష్మి 9.45 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి 10.30 సుమధుర గీతం

మ. 12.00 కార్మికుల కార్యక్రమం 12.30 సుధరై బి. ఎ. రామమూర్తి 1.00 శ్రీలలిత 1.40 వాద్యసంగీత

సా. 5.30 ఇంగ్లీషు 6.45 వార్తలు 7.00 [illegible] 7.30 వర్షపాతం 9.15 లలిత శేషాద్రి 10.30 [illegible] 12.00 జ్ఞాన మరు.

### మద్రాస్-బి

211.3 మి

ఉ. 6.00 ఎ వెలి 7.15 పెర్లిసై 7.30 ఎ వెలి

మ. 12.00 ఎ వెలి 1.00 పిల్లల సంగీతం

సా. 5.30 పిల్లల సంగీతం 6.00 [illegible] ఎ వెలి 6.40 ఇంగ్లీషు 7.15 ప్రసారాలు [illegible] 7.30 [illegible] 8.00 [illegible] 8.30 ఎ వెలి 9.30 పిల్లల సంగీతం 10.35 జ్ఞాన మరు.

# శాసనసభలకూ, ప్రభుత్వానికిగలభేదం

## శాసనసభలో చర్చ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11—ఒక శాఖ ప్రభుత్వంలో అంతర్భాగమవునా కాదా అన్న అంశంపై నేడు రాష్ట్ర శాసన సభలో కొంత సేపు చర్చ జరిగింది.

శాఖ ప్రభుత్వానికి భిన్నమైనదనీ, పరిపాలనా నిర్వహణలో అది ఒక భాగమనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, పంచాయితీ రాజ్య మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య అన్నారు.

అలాంటి తేడా ఉన్నదన్న నికి వీలులేదని ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అన్నారు.

శ్రీ వై. సత్యన్న (కమ్యూనిస్టు) అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నానంతరం ఈ విషయంపై చర్చ ఉత్పన్నమైంది. పట్టు వ్యతిరేకమైన బదిలీలు, [illegible] యూనిక్కలు, అధికారుల దుర్వినియోగం విద్యార్థులకై కల్పం చేస్తున్నట్లుగా చేరకుండ సమితి విద్య విస్తరణాధికారిపై [illegible] ఫిర్యాదు [illegible] చారు.

అలాంటి ఫిర్యాదు రాలేదని పంచాయితీ రాజ్యమంత్రి జవాబు చెప్పగా, ఫిర్యాదు చేయటం జరిగిందనీ, విద్య విస్తరణాధికారిని సస్పెండ్‌లో వుంచాలనీ కొందరు ప్రతిపక్ష సభ్యులు అన్నారు.

ఫిర్యాదు విద్యాశాఖ డైరెక్టర్‌కు చేయబడిందనీ, ప్రభుత్వానికికాదనీ, మంత్రి అన్నారు.

మంత్రి అలా జవాబిచ్చటంలో, విద్యాశాఖ డైరెక్టరేట్‌ను మంత్రి, ప్రభుత్వ అంతర్భాగంగా భావించటం లేదా అని ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు.

ప్రభుత్వం అనటంలో తాము సవివరంగా ఉద్దేశించామని మంత్రి అన్నారు.

ఈ దశలో జోక్యం చేసుకొని, డి. పి. ఐ. ప్రభుత్వంలో కాక, పరిపాలనలో ఒక భాగమని ముఖ్యమంత్రి చెప్పారు.

—:o:—

## అఖిలాంధ్ర ఉర్దూ మహాసభ

### మేనెలలో ఏర్పాటుచేయాలని విజయవాడ రీగల్ అసోసియేషన్ తీర్మానం

విజయవాడ, మార్చి 13: అఖిలాంధ్ర ఉర్దూ మహాసభను మేనెలలో ఏర్పాటుచేయాలని ఇక్కడ జరిగిన రీగల్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశములో తీర్మానించబడింది. తమమహాసభకు కేంద్రప్రభుత్వ ప్రతినిధులను, పార్లమెంటు శాసనసభల సభ్యులను, యావద్భారత దేశంనుండి కవులను ఆహ్వానించి మహాసభను అత్యంత వైభవంగా జరిపించాలని ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

విజయవాడ పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ స్.ఎం.ఎ. ఖుద్దూస్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో శ్రీ సయ్యద్ అహమ్మద్ అలీ పై తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ అబ్దుల్‌రహిమాన్ స్వాగతం పలికారు. శ్రీయుతులు హబీబ్‌ఖాన్, అబ్దుల్ సలాం, నిస్సార్‌అహమ్మద్‌జాన్, షరీఫ్ బి. హుస్సేన్, మొదలగువారు ఉర్దూభాష ప్రాముఖ్యాన్ని వివరించి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుతోబాటు ఉర్దూనుకూడా అధికార నోయ భాషగా గుర్తించవలసిందిగా కోరారు.

వించిపేటలో మున్సిపల్ కౌన్సిలువారు ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటుచేయవలసిందిగా శ్రీ షరీఫ్ బి. హుస్సేన్‌అహమ్మద్ అర్థించారు. శ్రీ సయ్యద్ అహమ్మద్ వందనసమర్పణ చేశారు.

# ** ఆకాశవాణి **

[ తెలుగులో వార్తలు :
ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8: మ॥ 1.30: సా॥ 6: రా॥ 9.]

### మంగళవారం, మార్చి 15

### హైదరాబాద్-ఎ

405.4 మి

ఉ. 6.30 పండోలారం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 డి. శేషగిరిరావు 7.45 నరోజ 8.15 సంగీత 8.30 : జయవాణి

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 2.01 సుమ సంగీత 2.10 ఉర్దూలో వార్తలు 2.20 సితార్.

సా. 5.30 స్థానిక ప్రసారాలు 5.35 విజయవాడకి 6.15 ప్రసారాలు వార్తలు 6.30 గ్రామస్థుల చేరేయా గోష్ఠి 7.15 తీర్థ 7.30 తెలుగు వార్తా వివరాలు 7.45 తెలుగులో వ్రాయటం 8.00 వీరు కోరిన పాటలు 8.40 ధ్వని 9.00 విజయవాడ 10.35 [illegible]

### హైదరాబాద్-బి

[illegible]
వికారాబాద్ 322.6 మి
సా. 5.30 [illegible] 9.30 [illegible]

[illegible]
ఉ. 6.30 ఎ వెలి 8.00 ఎ వెలి
మ. 12.30 ఎ వెలి 2.10 డి. శేషగిరి రావు
సా. 5.30 ఎ వెలి 7.15 ఎ వెలి 8.30 డి. శేషగిరిరావు 9.30 ఎ వెలి 10.35 మ. గణ మరు.

### విజయవాడ

357.1 మి

ఉ. 6.30 పండోలారం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 సంగీత జ్ఞాన 7.45 నేపథ్య 8.30 బి. రామకృష్ణశాస్త్రి

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి

సా. 5.30 స్థానిక ప్రసారాలు 5.35 స్టాటిక్ ప్రసారాలు 5.35 లలిత సంగీతం 6.05 వాద్య బృందం 6.25 ప్రస్తుతాంశం 7.15 తీర్థ 7.25 ముఖ్య ప్రసారాలు 7.30 తెలుగు వార్తా వివరాలు 7.45 తెలుగు సంగీతం 8.00 ఉభయ కుశలోపరి 8.15 హిందీలో కార్యక్రమం 8.45 వాద్య సంగీతం 9.30 సంగీత వాటిక 10.35 జ్ఞాన మరు.

### మద్రాస్-ఎ

416.7 మి

ఉ. 6.00 పండోలారం 6.05 భక్తి బి. ఎ. రామమూర్తి 6.45 భక్తిప్రాబల్యతో 7.00 సంగీత మంజరి 7.30 సంగీత [illegible] 8.15 తిరుప్పావై యూనిక్ 9.00 సి. ఎస్. రాజలక్ష్మి 9.45 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి 10.30 సుమధుర గీతం

మ. 12.00 కార్మికుల కార్యక్రమం 12.30 సుధరై బి. ఎ. రామమూర్తి 1.00 శ్రీలలిత 1.40 వాద్యసంగీత

సా. 5.30 ఇంగ్లీషు 6.45 వార్తలు 7.00 [illegible] 7.30 వర్షపాతం 9.15 లలిత శేషాద్రి 10.30 [illegible] 12.00 జ్ఞాన మరు.

### మద్రాస్-బి

211.3 మి

ఉ. 6.00 ఎ వెలి 7.15 పెర్లిసై 7.30 ఎ వెలి

మ. 12.00 ఎ వెలి 1.00 పిల్లల సంగీతం

సా. 5.30 పిల్లల సంగీతం 6.00 [illegible] ఎ వెలి 6.40 ఇంగ్లీషు 7.15 ప్రసారాలు [illegible] 7.30 [illegible] 8.00 [illegible] 8.30 ఎ వెలి 9.30 పిల్లల సంగీతం 10.35 జ్ఞాన మరు.

# * * క్రీడారంగం * *

## రేపల్లెలో అఖిలభారత బాల్ బాడ్మింటన్ పోటీలు

### సుదాసు కరీం జట్టుకు విజయం

రేపల్లె, మార్చి 12 : రేపల్లె తాలూకా [illegible] ఈ నెల ఒకటవ తేదీనుండి ఎనిమిది రోజులపాటు అఖిల భారత స్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ నేతి వెంకటరమణ పోటీలకు ప్రారంభోత్సవం చేశారు.

కిన్‌సుత్తి ప్రదర్శన జరిగిన ఈ పోటీలో జూనియర్స్‌లో సుదాసు కరీంజట్టు, విన్నర్స్‌గాను, పెంగోండ పుల్లయ్యజట్టు రన్నర్స్‌గాను వచ్చారు.

సీనియర్స్‌లో కూడా సుదాసు కరీంజట్టు విన్నర్స్‌గాను, సికింద్రాబాద్ ఆర్. ఆర్. సి. జట్టు రన్నర్స్‌గాను వచ్చారు.

డబుల్స్‌లో సుదాసు కరీంజట్టు విన్నర్స్‌గాను, పెంగోండ పుల్లయ్యజట్టు రన్నర్స్‌గాను వచ్చారు.

పోటీలు ముగింపుసభకు శ్రీ యడంచర్ల అధ్యక్షులు హాజరయ్యారు. శ్రీ పి. వి. మజ్జారావు బహుమతులు పంచిపెట్టారు. (స్వ.వి.)

### రాజమండ్రిలో శరీర సౌష్ఠవ పోటీలు

రాజమండ్రి, మార్చి 12 : రాజమండ్రిలోని శ్రీ గౌతమీ వ్యాయామ కళాశాలవారు ఏప్రిల్ 10 వ తేదీనుండి శరీర సౌష్ఠవ పోటీలను నిర్వహించనున్నారు. ఏప్రిల్ లయిలోగా దరఖాస్తులు పంపించవలసిన సంస్థ కార్యదర్శి శ్రీ ఎ. నారాయణరావు తెలియజేస్తున్నారు. (స్వ. వి.)

### తూర్పుగోదావరి జిల్లా టెన్నిస్ పోటీలు

కాకినాడ, మార్చి 12 : కాకినాడ సాంస్కృతిక సంఘ ఆధ్వర్యములో తూర్పుగోదావరి జిల్లా, ప్రథమ టెన్నిస్ టోర్నమెంట్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 23 వ తేదీన సంస్థాన్ 3 గంటల నుండి జరుగుతాయి. దీనికి పోటీదార్లు టోర్నమెంటు 15 వ తేదీ సాయంత్రం 6 గంటలలోగా చేరేటట్టు టోర్నమెంటు కార్యదర్శికి పంపాలి. 16 వ తేదీన డ్రా తీస్తారు.

జిల్లాలోని ఆటగాళ్లు, ఎమెచ్యూర్సు మాత్రమే ఈ పోటీలో పాల్గొనవచ్చును. టూర్నమెంటు కమిటీకి శ్రీ పైండా వెంకట నారాయణ (ఎం. ఎల్. సి.), అధ్యక్షుడుగాను, శ్రీ ఎస్. వి. ప్రసాదరావు కార్యదర్శిగాను, డాక్టరు పి. వి. వి. సత్యనారాయణమూర్తి టూర్నమెంటు కార్యదర్శిగాను, శ్రీ పి. భాస్కరరావు కోశాధ్యక్షులుగాను వ్యవహరిస్తారు.

### తూర్పు గోదావరిజిల్లా క్రీడామండలి పునర్నిర్మాణ

కాకినాడ, మార్చి 13 : తూర్పుగోదావరి జిల్లా క్రీడామండలి సమావేశం ఇటీవల ఇక్కడ జిల్లాకలెక్టర్ శ్రీ ఎం. లక్ష్మీపతి సమక్షంలో జరిగింది.

ఏవిధమైన రాజకీయ లక్ష్యాలకు కాకుండా, అధికార, అనధికార ప్రముఖులను కూడా సభ్యులుగా చేర్చుకొనడంద్వారా క్రీడామండలిని విస్తరించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ క్రీడామండలిని కోరుటకు ఈ సమావేశంలో తీర్మానించారు.

65—66 వార్షిక జిల్లా ఆటల పోటీలను నిర్వహించవలసిందిగా కలెక్టరుగారిని కోరాలనీ, నిధులను కేటాయించి ఆటలను నిర్వహించడానికి, స్టేడియం నిర్మాణానికి పని యోగించాలని నిర్ణయించారు.

ప్రభుత్వ బుకాల సేకరణద్వారా జిల్లాకు అభించిన కమిషన్ మొత్తంలో, సంక్షేమ నిధినుంచి, స్టేడియం నిర్మాణానికి నిధులను ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మండలి కార్యదర్శి శ్రీ పి. పెచ్. ఎన్. బి. శర్మ సమర్పించిన వివరణను సమావేశం ఆమోదించింది. (స్వ. వి.)

—:o:—

## సమగ్రకవి శ్రీ కాళోజీ

### వరంగల్లులో సన్మానం: పలువురి ప్రశంస

వరంగల్లు, మార్చి 12: జిల్లాలోని కవులనూ, రచయితలనూ, కళాకారులనూ సన్మానించే పథకంక్రింద వరంగల్లు జిల్లాపండిత ఎన్నికచేయబడిన కవులు కళోజీ నారాయణరావు, శ్రీ గంగుల శాయిరెడ్డిగార్లకు కళోజీకి ఇటీవల హనుమకొండ పబ్లిక్ లైబ్రరీలో సన్మానసభ ఏర్పాటయింది.

ప్రభుత్వ సాంస్కృతికశాఖ తరపున వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ జి. వెంకటేశ్వరరావుగారు ప్రభుత్వం సన్మానించే పథకం వివరాలు వివరించి కళోజీని అభినందించారు. శ్రీ మురళీధర్ అధ్యక్షత వహించారు. ఈ సభకు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పింగళి ధర్మారెడ్డి, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఆరెల్లి బుచ్చయ్య, శ్రీయుతులు బందారు సదాశివరావు, డా. సుప్రసన్నాచార్యులు, సాంటి కృష్ణమూర్తి, సి.వి. క్రిష్ణారావు, పూది రాజరంగారావు, పేర్వాల జగన్నాథం, చొల్లేటి సృసింహశర్మ, న్యాయవాదులూ, ఉపాధ్యాయులు కవిత్రయులు అనేకులు హాజరైనారు.

శ్రీ మురళీధర్ అధ్యక్ష ఉపన్యాసంలో 'కళోజీకి సన్మానం జరిగే సభకు అధ్యక్షత వహించగల అర్హత తనకు లేదనీ, తుదిక్షణంలో తానీ విధంగా అర్థించటంవలన అప్పనిసరిగా అంగీకరించానని అన్నారాయన.

సన్మానింపదగు కళోజీ, సభాధ్యక్షత వహిస్తున్న తామూ, ఇరువురూ ప్రభుత్వానికి అనుకూలవర్గం కాదన్నారు శ్రీ మురళీధర్.

ఇతర జిల్లాలలో సన్మానితులను ఎంచుకున్న తీరును చూడగా కళోజీ ఎన్నిక జరగటంలో రాజకీయ నాయకుల జోక్యం లేకుండా జరిగిందని అన్నారు. సన్మానంకోసం కళాకారులనూ, కవులనూ, సాహిత్యకులనూ ఎన్నికచేయు పనిలో జోక్యం చేసుకోవద్దని శ్రీ మురళీధర్ రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేశారు.

సమాజం లప్పుడుకలోనున్నప్పుడు సత్రపు పలచేయుటకు, సంస్కరించేయటానికి ప్రతీదినే బాధ్యత కలదనీ, లేనంటే బాధ్యతను నిర్వహించలేకపోతే ఆత్మవిశ్వాసం ఆవశ్యకమనీ, అధికారుల ప్రాపకంకోసం ఆత్మవంచనను పెల్లుబుద్దని శ్రీ మురళీధర్ కవులను అర్థించారు. అబద్ధ ఆత్మవిశ్వాసాన్ని పురస్కరించుకోవలసినదిగా కవులకు ఆయన విజ్ఞప్తిచేశారు. సమాజాన్ని సక్రమంగా నడుపగలం కవులవల్లనే సమాజాంతర్గతులైన రాజకీయాలూ, రాజకీయపక్షాలూ ఉద్ధరా ప్రజాస్వామ్యమూ పరిఢవిల్లుతుందన్నారు.

కళోజీ సమగ్రమైన కవియనీ, ఏ లక్ష్యాల సాధనకు కవిత్వంలో ప్రబోధిస్తాడో వానినే తాను ప్రవర్తన—ఆచరణద్వారా నిరూపిస్తారన్నారు.

లోపలను బహిర్గతంలోనూ, మంచిని ఏరోజుంలోనూ ఎత్తిచూపేవాడే నిజమైన మిత్రుడనీ, ఎదుట మొహమ్మటాడి మొఖంలోనూ గానే రెగనాడేవాడు పరమ శత్రువులని కళోజీ మిత్రులందూరు. ఇటువంటి ఉన్నత వ్యక్తిని సన్మానం చేయటం సంతోషించవలసిన అంశమే అన్నారు.

విద్యాధర టి.వి. సుబ్బరావుగారు గూర్చి పలచిన సంగీతాలు పలుకుతూ కళోజీ "అంధాయుగం" అని అభివర్ణించారు. కళోజీని సూర్యతో పోల్చి, పొద్దుపొడుపు కాంతి ఆయనదే అని అభివర్ణించారు. [illegible] శ్రీ మల్లారెడ్డి, శ్రీ వాసుదేవరావు, పరిషత్ కార్యదర్శి శ్రీ [illegible] ప్రసంగించారు. [illegible] శ్రీ [illegible] ధన్యవాదములతో సభ సమాప్తమైనది. (స్వ.వి.)

## 28 న పనినిలిపుదలకు ప్రజారోగ్య సిబ్బంది నిర్ణయం

సుంటూరు, [illegible] 11: ఆంధ్రప్రదేశ్ అఖిల ప్రజారోగ్య శాఖ ఉద్యోగుల సంఘం కార్యవర్గ ప్రత్యేక సమావేశంనిన్న సాయంత్రం ఇక్కడ శ్రీ పి. ఉమామహేశ్వరుడు అధ్యక్షతన జరిగింది.

కేంద్రప్రభుత్వోద్యోగులతో సమానంగా కరువుభత్యం పెంచటానికి ఉద్యోగుల కోర్కెను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించకపోవటం నిరసిస్తూ ఈ నెల 28 వ తేదీన పనులు నిలిపివేయటానికి నిర్ణయించారు. సెలవులు రద్దుచేసి పని చేయటానికి సమావేశంలో తీర్మానించారు. సమస్యలు తీరకపోతే నిర్ణయించటానికి [illegible] సమస్యలు తీరుకోడానికి కూడా నిర్ణయించారు.

స్థలానికి వ్యయప్రయాసలకు గురి తీసుకుని వెళ్లినవారు. ఆ సమయంలో "సభ మానేయండి" అల్లరి జరుగుతోంది అని కిలకిలలు కుదురు. 'అల్లరిజరిగితే అదుపులో పెట్టలేము గనుక సభ నిలిపివేయమని వ్రాయమన్నారు కార్యకర్తలు. ఆయన వ్రాయలేకపోయారు. సభ జరిగింది. రాళ్లూ, కుళ్లిన పండ్లు, కోడి గుడ్లు విసిరేశారు జనం, అయితే ఒక్కటీ ఎదుటగా వచ్చి ఆ పనిచేయలేకపోయారు. అవాకు వ్యతిరేకత ఉన్న ఎదురువచ్చే ధైర్యం గుండాలకు ఉండేదికాదు. మరి తగవాడో ? హైదరాబాద్‌పై పోటీకు చర్య అర్హుల నా ఇంట్లోని ఆవరణలో ఒకరు మేకల పందెంపెట్టారు. ఇదే మిటిలిన్యాయం అంటే "రాజకార్యం దుర్యోధనుడు పరవాలేదుకాని" అని అర్థించాడు. ఈనాడింత సభ్యులపిడి విపరీతంగా ఉంది. ఏప్రభుత్వం సుండాయబ్బాన్ని ఆణచలేదో దానికి ఆ గుండాయిజంలో భాగస్వామ్యం ఉన్నట్లే కదా అన్నారు కళోజీ.

తర్వాత అయిన గణనాయకునిపై కవితలో ప్రారంభించాడు. "నీ వాహనమైన ఎలుకకు ఆహారం అంతా తినేస్తున్నాయి. ఇండ్లు గోడలు తొలుస్తున్నాయి. భూగర్భాలను తొలచి బిల పూర్వములు నిర్మించుకుంటున్నాయి. మాకు తినితిండి లేదు. బతికలేదు. నీకు ప్రియమైన ఆహారమని ఆ ఎలుకలు పట్టలేనివి కాలేవు. గడ్డి పరకలూ, ఉమ్మెత్త కాయలూ. కాబట్టి బతికి కూడామాకు లభ్యంగా ఉన్నాయి. ఇక మాకు నీ బాబు కంటంతో దాచుకున్న గరళమే శరణ్యం" అనే భావంగల ఈ గేయం సభను ఆకర్షించింది. తర్వాత కళోజీ "అమ్మయా ! అభ్యుదయం", "జేజ—నా అవసరాలు', "బాపూ నీ వారుడు వస్తున్నాడు నీకడకు" "శాస్త్రి", "ఇందిర ఎన్నికే" వగైరా గేయాలను చదివారు.

ప్రభుత్వ సాంస్కృతిక శాఖ తరపున పంచరూపాయం బహుమతిని విద్యాశాఖాధికారి శ్రీ జి. వెంకటేశ్వరరావు సమర్పించారు. ధన్యవాదములతో సభ సమాప్తమైనది. (స్వ.వి.)

# రాష్ట్రవార్తలు

## సహకార శాస్త్ర ప్రాధాన్యం

### శ్రీ బి. ఎన్. రామన్ వివరణ

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, మార్చి 7: సహకారరంగము నకు రానురాను ఉజ్జ్వల భవిష్యత్తు ఉంటుందనీ— సహకారరంగములో నాయకులు సహకార కార్యక్రమముల నిజ్జాన సము పార్జన జరుగవలుంటనీ, నిర్దిష్ట పరిపాలనా సౌలభ్యము ఏర్పడుతుందనీ— ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల రిజిస్ట్రారు బి. ఎన్. రామన్ ఆంధ్ర విశ్వకళాపరిషత్తు— సహకార శాస్త్ర విద్యార్థుల సంఘములో ఉపన్యసిస్తూ చెప్పారు. సమావేశముకు ప్రొఫెసరు బి. పార్థసారథి, అధ్యక్షత వహించారు.

శ్రీ రామన్‌గారు సహకార శాస్త్రము అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉద్యోగాలు దొరికే అవకాశాలు రానురానూ ఎక్కువ అవుతాయి అన్నారు. (స్వ.వి.)

## శ్రీ ఎం. ఆర్. తిలక్‌కు ఒంగోలులో సన్మానం

ఒంగోలు, మార్చి 10 : నట భూషణ ఎం. ఆర్. తిలక్‌కు ఈ నెల 6వ తేదీన ఇక్కడ పురపాలక సౌధ పాటశాల ఆవరణలో సన్మానం జరిగింది. సభకు పురపాలక సంఘం ప్రత్యేకాధికారి శ్రీ కురుగంటి రామనాథం అధ్యక్షత వహించారు. అభ్యుదయ సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. పున్నారావు స్వాగతం చెప్పారు. శ్రీ పున్నారావు శ్రీ తిలక్‌కు సన్మానపత్రం సమర్పించారు.

నర్వశ్రీ వడ్లమూడి సీతారామారావు(ఆంధ్ర నాటక కళా పరిషత్తు అధ్యక్షుడు పులిపాటి వెంకటేశ్వర్లు, తురగా పుండరీకాక్షయ్య ఎం. పున్నయ్యచౌదరి (రిద్దిపాడు సమితి అధ్యక్షుడు) ఎం. ఎ. హకీం (నేషనల్ సబారి నేట్ జడ్జి) గారలు పూర్ణ కుంభంతో ముఖ్య అతిథిని సత్కరించి, నూతన వస్త్రాలు సమర్పించారు. శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లును కూడా సత్కరించారు.

శ్రీ తిలక్ తనకు జరిగిన సన్మానానికి ఉబితరితిని కృతజ్ఞత తెలిపారు. శ్రీ తూనుగుంట వెంకటేశ్వర్లు సంతత్కవేరీ జరిగింది. శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు, శ్రీ తిలక్‌కు "నటరత్న" బిరుదు ప్రదానం చేశారు. అభ్యుదయ సంఘం కార్యదర్శి శ్రీ ఎన్. పున్నారావు వందన సమర్పణ చేశారు.

## ప్రెస్ కార్మికులకు వేతన నిర్ణయం

### సంఘాన్ని నియమించాలని గుడివాడ సభలో విజ్ఞప్తి

గుడివాడ, మార్చి 10 :గుడివాడ ప్రెస్ వర్కర్సు యూనియన్ 4వ వార్షిక సభ ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్

# శాంతియుత సహజీవనం విబంధ విధానాల ప్రాశస్త్యం

## భారత-యుగోస్లావ్ ప్రధానుల ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 10 :

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, యుగోస్లావియా ప్రధాని శ్రీ పీటర్ స్టాంబోలిక్ లు నేడు విబంధవిధానం, శాంతియుత సహజీవనాల ప్రాశస్త్యాన్ని గురించి ప్రముఖంగా ప్రస్తావించారు.

యుగోస్లేవియా ప్రధాని గౌరవార్థం లాము ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి విబంధ విధానానికి, శాంతియుత సహజీవనానికి పది ఏళ్ల క్రితం ఎంత విలువ ఉందో ఈనాడూ అంతే విలువ ఉందనీ, సహజీవనంలో భారత్‌కు గల విశ్వాసం ఇటీవలి తాష్కెంట్ ఒప్పందంలో స్థిరపడ్డదని అన్నారు.

అంతర్జాతీయ రంగంలో భారత్ యుగోస్లేవియా దేశాల మధ్యగల స్నేహపూర్వక సహకారాన్ని గురించి ప్రస్తావించి శ్రీమతి గాంధి 1962 లో చైనా దాడి సందర్భంగా మీరు మాకిచ్చిన మద్దతూ, కాశ్మీర్ విషయంలో మీరు మద్దతూ మాకెంతో సంతోషదాయకమైనవి' అని అన్నారు.

శ్రీ స్టాంబోలిక్ తమ సమాధానంలో భారత్‌పాకిస్తాన్‌లమధ్య జరిగిన తాష్కెంట్ ఒప్పందాన్ని ప్రశంసించారు. శాంతి, లౌకిక జ్ఞానవిజయానికిది ఒక నిర్మాణాత్మకమైన ఉదాహరణ అని ఆయన అభివర్ణించారు. శాంతికొరకు పోరాడుతున్న వారందరికీ ఈ ఒప్పందము ప్రోత్సాహమిచ్చిందని శ్రీ స్టాంబోలిక్ ప్రశంసించారు.

ఉభయ దేశాల శ్రేయస్సు దృష్ట్యా ప్రపంచశాంతి పరిరక్షణ దృష్ట్యా ఈరెండు పొరుగు రాజ్యాలూ తమ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవటానికి అవకాశం కలిగించే ఈ ప్రకటనను తాము హర్షిస్తున్నామని ఆయన అన్నారు.

వియత్నాం ప్రజాస్వామ్య రిపబ్లిక్‌పై బాంబులు వేయటం శాశ్వతంగా నిలవజాలదనీ, దక్షిణ వియత్నాం శాశ్వతంగా జాతీయ విముక్తి సంఘటనను సంప్రతింపులలో సమానభాగస్వామిగా గుర్తించాలని శ్రీ స్టాంబోలిక్ అన్నారు. జెనీవా ఒప్పందాల కనుగుణంగా వియత్నాం సమస్య శాంతియుతంగా పరిష్కరించాలనీ, వియత్నాం ప్రజలే బయటి వారి ప్రమేయం లేకుండా తమ భవిష్యత్తును నిర్ణయించుకోవాలనీ ఆయన అన్నారు.

కొత్తగా స్వతంత్రం పొందిన కొన్ని ఆఫ్రికన్ దేశాలలో అగ్రి రాజ్యాలవారు జోక్యం కలిగించుకుంటున్నందుకు శ్రీ స్టాంబోలిక్ ఆందోళన వెల్లడించారు.

వలస సామ్రాజ్యాధిపతులు తమ పెత్తనాన్ని వదులుకోలేక సాగటమే ప్రపంచంలో అనేక యుద్ధాలకు కారణమని యుగోస్లావియా ప్రధాని అన్నారు. రోడేషియాలో తైనంభ్యాకులైన శ్వేత వర్ణీయుల వర్యలను గీతయన విరసించారు.

భారతదేశపు విబంధ విధానాన్ని, శాంతియుత సహజీవన మార్గాన్ని శ్రీ స్టాంబోలిక్ ప్రశంసించారు. అంతర్జాతీయ రంగంలో విబంధ దేశాల పరిధి పెరుగుతున్నదనీ, ఈ దేశాల మధ్య సహకారం క్రమంగా కూడా బలీయం కావాలనీ ఆయన అన్నారు.

అభివృద్ధిచెందిన దేశాలకూ చెందుతున్న దేశాలకూ మధ్య గల వ్యత్యాసం అగ్రిపోతగానే ప్రపంచ పరిస్థితి శాశ్వతంగాకుదుటపడదని ఆయన అన్నారు.

భారత్ యుగోస్లేవియాల మధ్య గత సంవత్సరం ఆర్థిక సహకార అభివృద్ధి విషయంలో జరిగిన కొత్త ఒప్పందాలను ప్రస్తావించి ఈ విషయంలో ఇంకా అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు.

శ్రీ స్టాంబోలిక్ తమ ప్రసంగంలో కీ. శే. శాస్త్రిని ప్రశంసించి, యుగోస్లావ్ ప్రజలకాయన ఎడల గల అభిమానాన్ని విరించారు.

భారత్ యుగోస్లావ్ స్నేహాన్ని బలీయం చేయటంలో ప్రముఖపాత్ర వహించిన నవ భారత నిర్మాత, శ్రీ నెహ్రూను శ్రీ స్టాంబోలిక్ ప్రశంసించారు. వివిధ దేశాలమధ్య శాంతి సహకారాలను పెంపొందించటానికి శ్రీ నెహ్రూ చేసిన కృషిని కొనియాడారు.

శ్రీమతి ఇందిరాగాంధి యుగోస్లావ్ ప్రధానికి టోస్ట్ ప్రతిపాదిస్తూ ఇంతకు ముందు చేసిన ప్రసంగంలో విబంధ విధాన శాంతియుత సహజీవనాలు ప్రపంచంలో ఉద్రిక్తతను తగ్గించి స్నేహాన్ని పెంచాయని అన్నారు.

భారతదేశంపై సాయుధ దాడి జరిగినయినాటికే ప్రజలు విబంధ విధానాన్ని మరింతగా హత్తుకొంటం మొదలుపెట్టారని శ్రీమతి గాంధి అన్నారు.

భారత్ యుగోస్లేవియాలకు ఒకే అభిప్రాయాలు ఉన్నాయనీ, గత 15, 20 సంవత్సరాలుగా ఉభయ దేశాలమధ్య ఎంతో సన్నిహితమైన అవగాహన ఏర్పడిందనీ, జవహర్ శ్రీ నెహ్రూ శ్రీ టిటోలమధ్య గల స్నేహానికి దాఖలాలు కావాలనీ అన్నారు. అంతర్జాతీయ రంగంలో భారత్ యుగోస్లేవియాల మధ్య గల సన్నిహిత సహకారాన్ని అభివర్ణించారు.

భారత్‌కు యుగోస్లేవియా చేస్తున్న ఆర్థిక సహకారాన్ని హర్షిస్తూ, ఉభయుల మధ్య వాణిజ్యం పెరుగుతున్నదనీ, ఇంకా ముఖ్యంగా పెంగుకు పరిశ్రమ కారణంగా పెరిగిందనీ అన్నారు.

శ్రీమతి గాంధి తమ ప్రసంగంలో వియత్నామ్ విషయం ప్రస్తావించారు.

### ఉభయ ప్రధానుల మంతనాలు

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా, యుగోస్లేవియా ప్రధాని శ్రీ స్టాంబోలిక్ నేటి పొయ్యంత్రం 45 నిముషాలపాటు మంతనాలు జరిపారు. వియత్నాం సమస్య గురించి, ఆఫ్రికాలో యిటీవల జరిగిన సంఘటనలను గురించి వారు చర్చించారని తెలుస్తున్నది.

నేటి చర్చలు ప్రాథమికమైనవనీ, చర్చలు కొనసాగగలవనీ అధికార ప్రతినిధి ఒకరు అన్నారు.

విబంధ దేశాల విషయంలోనూ, విబంధ విధానాన్ని బలీయం చేసే విషయంలోనూ ఉభయులూ తమ తమ అభిప్రాయాలను తెలియజేసుకున్నారనీ, ఈ చర్చలో చాలవరకూ ఉభయులూ ఏకాభిప్రాయాలు కలిగిఉన్న విషయం వెలువడ్డదనీ తెలుస్తున్నది.

వియత్నాం, ఆఫ్రికా పరిస్థితులను గురించి కైరోలో విబంధ దేశాల మహాసభ జరుపాలనే యుగోస్లావ్ సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రతిపాదనను గురించి కూడ వీరుభయులూ చర్చించారని తెలుస్తున్నది.

ఈ చర్చలలో భారత ప్రధానికి, విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, విదేశీ వ్యవహారాలమంత్రి శ్రీ దినేశ్‌సింగ్, విదేశాంగ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝా, బ్రిగేడియర్ భారత రాయబారి శ్రీ ఆర్. ఎస్. మణేలు సహాయకులుగా ఉన్నారు. చర్చలలో పాల్గొన్న యుగోస్లావ్ ప్రధాని బృందంలో భారత్‌లోని రాయబారి డా. లదినో ఉపాధ్యక్ కూడ ఉన్నారు.

యుగోస్లేవియా ప్రధాని తమ బృందముతోపాటు ఇంతకుముందు గాంధి, నెహ్రూ లాల్‌బహదూర్‌ల సమాధులను సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

యుగోస్లావియా విదేశవాణిజ్య శాఖ మంత్రి శ్రీ జవరీలిక్ ఎ.బి.బి.ఎ.ఎ.] తన ఇద్దరు సహకారులతోపాటు కేంద్ర వాణిజ్యశాఖామంత్రి శ్రీ మనుభాయ్‌షాతో ఈ నెల 9 వ తేదీ భారత యుగోస్లావ్ వ్యాపారార్థక సహకార విస్తరణను గురించి చర్చించారు.

# "ప్రయివేటురంగం తాకిడికి తట్టుకోలేక వెనుకంజ"

## బడ్జెట్ ప్రతిపాదనలపై కాంగ్రెస్ సభ్యుడు ఝా అజాద్ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 12:

"ప్రయివేటు రంగంలోని కంపెనీల తాకిడికి తట్టుకోలేక వెనుకంజవేసినట్లుగా వున్నాయి కొత్త ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రతిపాదనలు" అని నిన్న లోక్ కాంగ్రెసు సభ్యుడొకడు విమర్శించారు.

ఆ సభ్యునిపేరు ఝా అజాద్. ఆయన యింకా యిలా అన్నారు : "ఆర్థిక మంత్రి శ్రీ సచిన్ చౌధురి దేశ ఆర్థిక వ్యవస్థలోని లోపాలనైతే బాగానే కనిపెట్టారు. కాని, అందుకు చికిత్సలను మాత్రం సరిగ్గా పొందుపర్చలేక పోయారు."

"దేశ ఆర్థిక స్థితి ద్రవ్యోల్బణం వల్ల దెబ్బతిందట్టుగా" అని తాను సూచించిన ఆర్థిక మంత్రి ఎక్నోమిక్ సంకటాలను పెంచాలని ఆయన విమర్శించారు.

సాధారణ బడ్జెట్‌పై రెండవ రోజు చర్చలో శ్రీ ఝా మాట్లాడారు.

"పారిశ్రామిక వాస్తవానికి పారిశ్రామిక లాభాలు పడిపోలేదు. పడిపోయినదల్లా యీ 'యూటిలిటీస్' రంగం అని శ్రీ ఝా పేర్కొన్నారు.

"ఈ బడ్జెట్ ప్రత్యేకాన్వేషణలు కానేరని కొన్ని మినహాయింపులను మధ్యతరగతి లక్ష్యించి చేసింది కాని ఆర్థిక రాబడులలో గల వ్యత్యాసాన్ని లగ్గించేయత్నం ఏదీ చేయలేదు."

"అంతేకాదు. ఈ బడ్జెట్ మనం చెప్పుకునే సోషలిజం పెంపొందించే పంథాలో ఏ ప్రతిపాదనలు చేయలేదు.

"ఇన్సూరెన్సు యిలాంటి 4వ ప్రణాళికకు యిది మంచి పూర్వపైన ప్రారంభాన్ని సూచించనే లేదు" అని ఆ సభ్యుడు పేర్కొన్నారు.

శ్రీ ఝూతో పాటు అదే భోజనంలో మరో కాంగ్రెసు సభ్యుడు శ్రీ రవీంద్రవర్మ కూడ విమర్శిస్తూ "ఆర్థికమంత్రి ప్రభుత్వరంగాన్ని విస్తరించే ప్రయత్నమేమీ చేయలేదు" అన్నారు.

ఆర్థిక మంత్రిని నేడు మరి కొందరు కాంగ్రెసు సభ్యులు "పాత్రమైనదే తాగేరల ఉన్నది స్వల్ప వ్యవధియైన, మంచి బడ్జెట్ చేశారు" అని ప్రశంసించారు.

—:o:—

# జూన్ నాటికి గోవా మంత్రివర్గం రాజీనామా

## రాష్ట్రపాలన సభలోని అధికార పక్షం నిర్ణయం

పాంజిమ్, మార్చి 8 :

గోవా భవితవ్యంపై కేంద్రప్రభుత్వం అచ్చితమైన ప్రకటన చేయకపోయినట్లయితే, వచ్చే జూన్‌నెలలో బందోద్కర్ మంత్రివర్గం రాజీనామా ఇవ్వనున్నదని గోవా పాలక పక్షమైన మహారాష్ట్రవాదీ గోమంతక్ శాసనసభ పార్టీ తీర్మానించింది.

నేటిరాత్రి జరిగిన శాసనసభపార్టీ సమావేశంలో ఈ నిర్ణయం గైకొనటం జరిగినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అయితే ఈ నిర్ణయాన్ని పార్టీ సారథ్య సంఘంగాని, 'అధిష్టాన వర్గం' గాని ఆమోదించవలసి ఉన్నది. సారథ్య సంఘం, శాసన సభపార్టీ సంయుక్త సమావేశం లేవు ఏర్పాటయింది.

గోవా భవితవ్యంపై కేంద్రం అచ్చితమైన ప్రకటన చేయకపోయినట్లయితే మార్చి 14వ తేదీకల్లా బందోద్కర్ మంత్రివర్గం రాజీనామా చెయ్యాలని, సారథ్య సంఘం, పక్ష సమావేశం తీర్మానించింది.

# ఆధికోత్పత్తికి కొత్తవ్యూహం

## కేంద్రమంత్రి గోవిందమీనన్ వివరణ

త్రివేండ్రం, మార్చి 9 : నాలుగవ ప్రణాళిక ఆఖరుకు ఆహారోత్పత్తి 8.80 కోట్ల టన్నులనుంచి 12.50 కోట్ల టన్నులకు పెంచేందుకు కేంద్ర ఆహారమంత్రిత్వశాఖ ఒక 'వ్యూహాన్ని' రూపొందించినదని, కేంద్ర ఆహార వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడిక్కడ చెప్పారు. ప్రస్తుత ఆహార పరిస్థితిని చక్కదిద్దేందుకు ఈ వ్యూహం తూచ కల్పన జరిగిందన్నారు.

కొత్త రకానికి చెందిన మెరుగైన రకపు, గోధుమల, జొన్న విత్తనాల వాడకం, ఉత్తమ వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టటం, సహకారంలో అభ్యుదయ విధాన అనుసరణ ఈ వ్యూహంలో ముఖ్యాంశాలని ఆయన చెప్పారు.

ఈ లక్ష్యం దృష్టిలో పెట్టుకుని మంత్రి వర్గాన్ని పునర్వ్యవస్థీకరించటం జరిగిందనీ, శ్రీ మీనన్ చెప్పారు. వ్యవసాయం, పశు సంరక్షణ, చేపల పెంపకం, సహకారాభివృద్ధి పనికాలు, సహకారం, ఆహారపుల పెంపకాలను కలిపటానికి కారణం, సమస్యలన్ని సాధించాలని నాలుగు ప్రణాళికలో లక్ష్యసాధన జరగాలన లక్ష్యించటమేనన్నారు.

కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషిచేసి ప్రస్తుతం ఉన్న ఆహార క్లిష్ట పరిస్థితిని అధిగమించగలమన్న ఆశాభావాన్ని శ్రీ మీనన్ వ్యక్తపరిచారు. ప్రస్తుత ఆహార పరిస్థితిలో ఆందోళన చెందేందుకు అవకాశం లేదని తాము విశ్వసిస్తున్నామన్నారు. అయితే, విత్తనాలు ఏర్పాటుచేయటానికి, దుబారాను అరికట్టి, ఆహారధాన్యాల వాడకంలో ఒక క్రమశిక్షణను ప్రవేశపెట్టవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

ఏటా దేశంలో తయారవుతున్న వుల్లో గామి చ్చిత్తంగలరైతులతోకేంద్రం,రాష్ట్రాల' మధ్య సహకారంతో ఉత్పత్తి లక్ష్యసాధన ఎందుకు వీలుకాదో తమకు తెలియటంలేదని కేంద్రమంత్రి అన్నారు.

దీర్ఘకాలికమైన సత్యాలను గైకొని, ఆహార అవసరాలకోసం ప్రపంచంలోని ఇతర దేశాలపై భారత్ ఆధారపడకుండాచూడాలని శ్రీ మీనన్ చెప్పారు.

ప్రస్తుత విపత్కర పరిస్థితులనుంచి, ఇతోధిక శక్తితో భవిష్యత్తులో చిక్కులు కలగిగలన్న భయంలేకుండా, దేశం అధిగమించగల్గన్న విశ్వాసాన్ని ఆయన ప్రకటించారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ మీనన్ పై విషయాలు చెప్పారు.

# రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ వ్యవహారం

## మార్చి 18 న ప్రతిపక్షనాయకులతో చర్చ: శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 13—ఆంధ్ర పేపర్ మిల్లుకు ప్రైవేట్ కంపెనీకి బదిలీ విషయం, రామగుండం విద్యుత్‌కేంద్రం గురించి రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి డాక్టర్ ధర్మతేజకు మధ్య కుదిరిన ఒప్పందం గురించి, రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ వ్యవహారాలు గురించి చర్చించేందుకుగాను, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శుక్రవారం 18 వ తేదీ ఉదయం శాసన సభ భవనంలోని కమిటీ గదిలో శాసన సభలోని ప్రతిపక్షాల నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం అధికారుల సమావేశాన్ని ఏర్పాటుని చేస్తున్నారు.

ఈ చర్చలలో పాల్గొనడంలో ఆసక్తిగల, సభలోని ఇతర సభ్యులు కూడా వాటిలో పాల్గొనవచ్చని ముఖ్యమంత్రి నిన్న శాసన సభలో ప్రశ్నోత్తరాల ముందు తెలియజేశారు.

ఆంధ్ర పేపర్ మిల్స్ బదిలీకి సంబంధించిన మొదటి ప్రశ్నను సభ వారు చేపట్టడానికి ముందుగా శ్రీ తెన్నేటి విశ్వనాథం ఆ ప్రశ్నను గురించి ప్రస్తావించి, శుక్ర ప్రశ్నను సభ ముందుకు తీసుకు రావడంలో అనవసర జాప్యం చేసినందుకు విచారం వ్యక్తపరిచారు. "మధ్యయుగం"లో ఈ ప్రశ్న వేశామనిఆయనఅన్నారు.

అధ్యక్ష స్థానంలో వున్న ఉప సభాపతి శ్రీ వాసుదేవ కృష్ణాజీ నాయక్ శ్రీ తెన్నేటి అభిప్రాయంతో ఏకీభవిస్తూ ప్రభుత్వమే ఈ జాప్యం చేసిందా అని తెలుసుకో గోరుతున్నామన్నారు.

ఆంధ్ర పేపర్ మిల్సు బదిలీ చేయబడి ప్రైవేట్ పార్టీ వారికి, ప్రభుత్వానికి మధ్య ఒప్పందం కుదరడంలో జాప్యం జరిగినందు. ఈ ప్రశ్న ఉద్దేశపూర్వకంగా వాయిదా వేయబడినదని ముఖ్యమంత్రి చెప్పారు.

పేపర్ మిల్సు రామగుండంవిద్యుత్‌కేంద్రం ఒప్పందం, రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ వ్యవహారాల గురించి తాను ప్రతిపక్ష నాయకులతో చర్చించడానికి సంకల్పించినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ఈ సమావేశానికి అధికారులను కూడా ఆహ్వానిస్తారు. కావున అట్టి సమావేశం జరిగేవరకు, ఈ మూడు సమస్యలకు సంబంధించిన ప్రశ్నలు వేయకుండా వొర్మి వహించవలసిందని ఆయన సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఆ సమావేశానంతరం ఇందుకు సంబంధించిన ప్రశ్న లన్నింటినీ తీసుకోగలరు.

శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, పిల్లల మర్రి వెంకటేశ్వర్లు, వాలిలాల గోపాల కృష్ణయ్య ప్రభృతులు ముఖ్యమంత్రిసూచనను అంగీకరించారు. ఈ నెల 18 వ తేదీన 11—30 గంటలకు శాసన సభ భవనంలోని కమిటీ గదిలో సమావేశం జరుగుతుంది.

ఈ సమస్యలకు సంబంధించిన వివరాలు సభ్యులకు అభ్యర్థిస్తే వారు వాటిని కూలంకషంగా పరిశీలించి సమావేశానికి రాగలరని శ్రీ పిల్లల మర్రి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

—:o:—

కాంటియాగో (చిలి), మార్చి 12—ఉత్తర చిలీలో వున్న ఎల్‌సాల్వెడార్ రాగి గనుల కార్మికులకు పోలీసు దళాలకు మధ్య జరిగిన తీవ్రమైన సంఘర్షణలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. 30 మందికి గాయాలు తగిలాయి.

ఈ సంఘటనలకు నిరసనగా చిలియన్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు వచ్చే మంగళవారంనాడు 24 గంటల సమ్మె చేయాలని ఆలోచించింది.

## ఖర్చుగా మారిన బహుమతి

మద్రాసు, మార్చి 11 : ఆస్ట్రేలియా నుండి బహుమతిగా అందిన 14 ఎద్దులను స్వీకరించేందుకు మద్రాసు ప్రభుత్వానికి రవాణా ఖర్చు 65 వేల రూపాయలు అయింది.

లోటు గలవారికి సహాయం చేసేందుకు ఏర్పాటు కాబడిన ఆస్ట్రేలియన్ సంఘం యీ బహుమతి పంపింది.

రవాణా ఖర్చు యింత ఎక్కువగా ఉన్నందున యికమీదట ఎద్దులను బహుమతులుగా యివ్వదలిస్తే అది నిరుత్సాహపరచదని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని మద్రాసు శాసనసభలో అంటరానితనం శాఖామంత్రి శ్రీ కక్కన్ అన్నారు.

ఆస్ట్రేలియా పంపిన యీ ఎద్దులలో 4 ఎద్దులు, 10 ఆవులు ఉన్నాయి. ఆవులలో నాల్గింటిని బాలుర సేవాశ్రమానికి పంపటం జరిగింది. మిగిలిన వాటిని పశు సంవర్ధక శాఖకు అప్పచెప్పాలని మంత్రి అన్నారు.

# "పంజాబీసుబా పై పార్లమెంటు చర్చ"

## సభ్యుల కోరికపై సత్యనారాయణసిన్హా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 11 : 'పంజాబీ సుబా ఏర్పాటు ప్రతిపాదనకు సంబంధించి' వచ్చే వారం లోక్‌సభలో చర్చ జరగాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కాశీవీర్‌శాస్త్రి, జనసంఘ సభ్యుడు శ్రీ స్వామి రామేశ్వరానంద్‌లు కోరిన కోర్కెను శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు ఆమోదించలేదు. మంత్రివర్గ ఉపసంఘమూ, పార్లమెంటరీ సంఘమూ రెండూ తమతమ నివేదికలను సమర్పించేటంత వరకూ, పార్లమెంటులో యీ అంశంపై చర్చ జరుగరాదన్నారు.

కేరళ—బెంగాల్‌లలాగే అక్కడకూడా అలర్జు చెలరేగకముందే చర్చ జరగడం మేలని శ్రీ కాశీవీర్‌శాస్త్రి అన్నారు.

# భారత్, తూర్పు జర్మనీలమధ్య వాణిజ్యాభివృద్ధి ఆవశ్యకత

## జి. డి. ఆర్. ప్రధాని వివరణ

లిప్‌జిగ్, మార్చి 10: భారతదేశంలో వాణిజ్యం అభివృద్ధి చేసుకొనటం ఎంతో ముఖ్యమని, భారతదేశంనుండి యిజనిరింగ్ తదితర సాంప్రదాయసిద్ధంకాని సరకులను విరివిగా దిగుమతి చేసుకోవాలనీ తూర్పు జర్మనీ ప్రధాని శ్రీ విల్హిస్టెవ్, వాణిజ్యమంత్రి శ్రీ హార్ట్‌పెటెల్లే పేర్కొన్నారు.

తూర్పు జర్మనీ మార్కెటును పరిశీలించి వాణిజ్యం అభివృద్ధి చేయటానికి తమ దేశంలో భారత అధికార ప్రతినిధి ఒకరు ఉండాలని కూడా రు పేర్కొన్నారు.

లిప్‌జిగ్‌లో గల వాణిజ్య ప్రదర్శనను తిలకించటానికి వచ్చిన ప్రముఖులకు అధికారయుతంగా స్వాగతోత్సవ సమయంలో తూర్పు జర్మనీ ప్రధాని పి. నా. ఐ. విలేఖరితో ప్రసంగిస్తూ యీ విషయం తెలియజేశారు.

భారత దేశం త్వరితగతిని ఆర్థిక సంబంధాల అభివృద్ధిని తమ దేశం కోరుతున్నదనీ దానిని సాధించేందుకై పారిశ్రామిక, వాణిజ్య బృందాలు యిచ్చే ప్రతిపాదనలను తమ దేశం పరిశీలిస్తుందనీ తూర్పు జర్మనీ ప్రధాని వివరించారు.

భారతదేశం తూర్పుజర్మనీ కలసి చర్చించుకోవలసిన అంశాలు అనేకం ఉన్నాయనీ అయితే తమ దేశంలో భారత అధికార ప్రతినిధి లేకపోవటం పెద్ద లోపంగా ఉన్నదని ఆయన అన్నారు.

ఆగ్నేయ ఆసియా ప్రాంతంలో తూర్పు జర్మనీ గల వాణిజ్య సంబంధాలు భారత్‌తో అత్యధికంగా ఉన్నాయన్న విషయం ఒకనర్వేవలన తేలిందని ప్రపంచ పత్రికలకు నెందిన 200 మంది ప్రతినిధుల సమక్షంలో ప్రసంగిస్తూ వాణిజ్యమంత్రి అన్నారు.

ఇక్కడి ప్రదర్శనలో భారత్ విభాగంలోకి వివరణలకై వచ్చిన వి రణలను అనుసరించి భారతదేశంనుండి ఇంజనిరింగ్ సామానులు, లోహపరిశ్రమ సరుకులు విరివిగా దిగుమతి చేసుకొనే సూచనలు కనబడుతున్నాయని పి. టి. ఐ. విలేఖరి ప్రస్తావించారు.

నిన్న యీ ప్రదర్శనను ప్రారంభించగానే తూర్పు జర్మనీ ప్ర ని భారతీయ విభాగాన్ని సందర్శించారు.

నిన్న యీ విభాగంలో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశానికి యూరప్‌నుండే గాక ఆఫ్రికా దేశాలనుండి కూడ పత్రికా ప్రతినిధులు విశేషంగా పాల్గొనరయ్యారు.

—:o:—

# దుర్భిక్ష ప్రాంతాలకు సహాయం

## వాటికన్ పత్రికచే 20 లక్షల డాలర్లు వసూలు

వాటికన్ నగరం, మార్చి 12—భారత దేశంలోనూ ఇతర ప్రాంతాలలోనూ గల లోటు ప్రాంతాలకు సహాయం చేసే నిమిత్తం తాము ఇంతవరకు 20 లక్షల పౌండులను ధనాన్ని సమకూర్చామని వాటికన్ నగర వార్తా పత్రిక అబ్జర్వేటోర్ రొమానో నేడు ప్రకటించింది.

# భారత్-సింహళం ఒప్పందం ఆమలు

## కార్మికుల సమస్యల పరిశీలనకు సంఘం ఏర్పాటు: సింహళ ప్రధాని ప్రకటన

కొలంబో, మార్చి 11 : భారత్—సింహళం 1964లో కుదుర్చుకొన్న ఒప్పందం అమలువల్ల తమ దేశంలోని తేయాకు, రబ్బర్ తోటల నిర్వహణలో ఏర్పడే సమస్యల పరిశీలనకు ఒక సంఘాన్ని నియమించాలని ప్రధాని డడ్లీ సేనానాయకె నిర్ణయం గైకొన్నారు.

కార్మికుల సమస్య ఈ సంఘం పరిశీలించే అంశాలలో ముఖ్యమైనది.

తాత్కాలిక ప్రధానిగా వ్యవహరిస్తున్న శ్రీ జె. ఆర్. జయవర్ధనే నిన్న సింహళ పార్లమెంటులో ఈ విషయం ప్రకటించారు.

భారత్‌తో కుదుర్చుకొన్న ఒప్పందం ప్రకారం ఆదేశానికి తిప్పినంపే కార్మికుల స్వదేశంలో ఇప్పుడు ఉండేవారే భారతీయుల సిబ్బందిలో షరతేమీ చేయని ఆయన వివరించారు.

1964 అక్టోబర్‌లో భారత, సింహళ ప్రధానుల మధ్య ఈ ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం 5 లక్షల 25 వేల మంది భారతీయులను 15 సంవత్సరాలలో స్వదేశానికి తిప్పి పంపుతారు. వీరిలో లక్షకు సంఖ్యకులు తేయాకు, రబ్బరు తోటల్లో పనివారు.

ఢిల్లీలో.

కూచ్—బీహార్ మహారాజుకు గుర్రం నిమిత్తం నుంచి క్రిందపడ్డారు. గుర్రం అదుపుతప్పి పడింది.

# కూచ్ - బీహార్ మహారాజుకు ప్రమాదం

## పోలో ఆటలో దుర్ఘటన

జైపూర్, మార్చి 12 : కూచ్—బీహార్ మహారాజు నేడు పోలో క్రీడ ఆడుతుండగా ప్రమాదానికి లోనయ్యారు. ఆయనకు స్వల్పగాయములు తగిలాయి. మెడకు దెబ్బతగిలింది.

ప్రమాదం సంభవించిన వెంటనే ఒక డాక్టరు పోలోమైదానంలోనే ఆయనకు చికిత్సనిచ్చి, అస్పత్రికి పంపారు.

మహారాజా పరిస్థితి "ప్రమాదకరంగా లేదు"ని ఆస్పత్రి అధికారులు చెప్పారు.

కూచ్ ప్రారంభమైన దసరాపండుగకు జైపూర్ మహారాజా బందిని పట్టుకునేందుకు యీ గుర్రంలో మైదానం మధ్యలోకి దిగ్విజయమాడారు. (61వ అఖిలభారత అయిన కెప్టెన్ బెంగాల్ ఛాంపియన్ అయిన ఆయన కూచ్—బీహార్ మహారాజా కూడా బంగ్లాదేశం అయిన పాకిస్తాన్ గుర్రంమీద వచ్చారు. కూచ్—బీహార్ మహారాజా గుర్రం, జైపూర్ మహారాజా గుర్రం మధ్య కళ్లను పడింది.

# తిరుమల - తిరుపతి దేవస్థానములు, తిరుపతి

## టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు సీలువేసిన టెండరు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి తేది 25—3—66 సా. 4—00 గంటలలోగా చేరునట్లు పంపకోరబడుచున్నవి. ఇతర వివరములను తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుపతి వారినుండి పొందవచ్చును టెండరు డాక్యుమెంటు ఖరీదు క్రింద స్టేటుబ్యాంకు అఫ్ ఇండియా లేక ఆంధ్రా బ్యాంకు చలానాను దాఖలుపరిచినయెడలనే సదరు డాక్యుమెంటు సప్లయి చేయబడును. చెక్కులు, మనియార్డర్లు అంగీకరింపబడవు.

| వరుస నెం. | పని పేరు | ఎస్టిమేట్ సొమ్ము | ధరావతు సొమ్ము | పనిపూర్తి చేయవలసిన కాలము | టెండరు డాక్యుమెంటు వెల |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| | | రు. | రు. | | రు. |
| 1. | తిరుపతి ఎస్. వి. ఆర్ట్స్ కాలేజి కొత్త భవనమునకు టి. డబ్లు. ఎస్. లేబరేటరీ ఫర్నిచరు సప్లయి చేయుట. | 54500 | 1360 | 45 రోజులు | 5/— |
| 2. | తిరుపతి ఎస్. వి. ఆర్ట్స్ కాలేజి యందలి ఫిజిక్స్ విద్యార్థులకు భవనము కట్టుట. | 70000 | 1725 | 4 నెలలు | 5/— |
| 3. | తిరుపతి ఎస్. వి. ఆర్ట్స్ కాలేజి యందు గ్యాస్ ప్లాంట్ యేర్పాటు చేయుట. | 65000 | 1630 | 4 నెలలు | 5/— |
| 4. | తిరుపతి జి. ఎస్. హాదా పిఠి యందలి పాత గోశాల యందు పెట్రోల్ ఎక్స్‌ప్లేంజికి భవనము కట్టుట. | 67000 | 1670 | 6 నెలలు | 5/— |
| 5. | తిరుపతి కొత్త ఎస్. వి. ఆర్ట్స్ కాలేజి యందు లయిల్ గ్యాస్‌ప్లాంట్ సరఫరాచేసి, బిగించుట. | 85000 | 1900 | 45 రోజులు | 3/- |

తిరుపతి,
9 మార్చి, 66

(సం) కే ఉమాపతి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.


పుస్తకా
5 పుస్తకముల సె
(1) కొక్కోక శాస్త్ర
(3) బంబల పద్మతుల
(5) రమ్య పోటో
కం రు. 2/—.
ఇంగ్లీషులో
SULEKH
(APD-7) Be

చర్మ
బాధపడ
ఆర్ శ

పిలల :
సంతానాలు
విజయవాడ
గుంటూరు :
సంప్రదిం
ANAN

ది సిప్పీ
ఇండి
రిజిస్టర్డ్ ఆఫీ
4వ అంతస్తు, దిల్‌షా
ప్లాజాబిల్డింగ్ / మద్రా
tSS 'స్టేట్ ఆఫ్ మద్రా
పై నౌక ప్రయాణీకులతో సింగపూర్ పోర్టు స్ట్రేట్స్‌హాం మరియు పినాంగుల నుండి ప్రయాణమై నాగపట్నము నకు 16—3—1966 తేదీ ఉ. 7 గంటలకున్న, మద్రాసునకు 17—3—1966 తేదీ ఉ. 7 గంటలకును వచ్చి చేరుకొనును. వాక రేవు చేరగానే ప్రయాణీకులు నౌకనుండి దిగవలసిందురు. మద్రాసు ప్రయాణీకులు వార్ఫ్‌షెడ్‌లో దిగవలసిందురు. ఏజెంట్లు :
కే. సి. పి. షేక్ మహమ్మద్ కౌలర్ అండ్ కో., 41, లంగిచెట్టి వీధి, మద్రాసు—1.
టెలి : 22761 తంతి : 'SHIPINDIA'
—:o:—
పండుకాలు, నాగపట్నము.
టెలి : 72 తంతి : "SH

పీటర్ స్టాంబోలిక్ ఈ నెల 10 వ తేదీన శ్రీమతి లితాశాస్త్రిగారి, దుఃఖోపశమనం చేశారు.

# రెండు నాటో సంస్థల నుంచి ఫ్రాన్స్ నిష్క్రమణ

పారిస్, మార్చి 12.

నాటో ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన రెండు మిత్ర రాజ్య సైనిక సంస్థలనుంచి తాను ఉపసంహరించుకుంటున్నట్లు ఫ్రాన్స్ నేడు ప్రకటించింది. పారిస్ సమీపాన గల ఈ రెండు సంస్థల ప్రధాన కార్యాలయాలను మరో దేశానికి మార్చివలసి ఉంటుంది.

నాటోలో తనతోపాటు సభ్యత్వంకల 14 దేశాలకు ఫ్రాన్స్ నిన్న, మొన్న అందజేసిన ఒక పత్రంలో ఈ ప్రకటన ఉన్నది. ఆ పత్రం నేటి మధ్యాహ్నం ఇక్కడ ప్రచురించబడింది.

ఇప్పుడు ఫ్రాన్స్ ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన రెండు సైనిక సంస్థలు ఇవి: (1) పశ్చిమ యూరోపులోని మిత్రరాజ్యాల ప్రధాన కార్యాలయం. దీని అమెరికాకుచెందిన జనరల్ లిమన్ లెమ్నిట్జర్ ఆధిపత్యంక్రింద పని చేస్తున్నది. (2) కేంద్ర యూరోపులోని కార్యాలయం. దీనిప్రధాన కార్యాలయం ఫ్రాంకెన్‌బెర్గ్ వద్ద ఉన్నది. ఫ్రెంచి జనరల్ జీన్ క్రెస్టిన్ దీనికి ఆధిపత్యం వహిస్తున్నారు.

జర్మనీలో మిత్రరాజ్యాల ఆధిపత్యంక్రింద ఉన్న తన విమాన, పదాతి దళాలను కూడా ఉపసంహరిస్తున్నట్లు ఫ్రాన్స్ తన పత్రంలో తెలియజేసింది.

## డిగాల్ వివరణ

నాటో సైనిక సంస్థలనుంచి ఫ్రాన్స్‌ను ఎలా ఉపసంహరించదలచింది లధ్యక్షుడు శ్రీ డిగాల్ నేడు వివరించారు.

నాటో సైన్యాలనుంచి ఫ్రాన్స్ తన సైనిక దళాలను ఉపసంహరించినట్లయితే, ప్రస్తుతకు ఫ్రాన్స్ ఆధ్వర్యంలో ఉన్న తన అణ్వాయుధాలను తిరిగి తీసుకునే విషయాన్ని అమెరికా పరిశీలిస్తున్నదని అమెరికా అధికారులు చెప్పారు.

ఈ పరిస్థితిని అధ్యక్షుడు శ్రీ జాన్సన్‌కు సేరుగా తెలియజేసేందుకు రాయబారి శ్రీ చార్లెస్ బోహెన్ నేడు విమానంలో బయలుదేరి వెళ్లారు. ఆయన ఒక వారం రోజులలో తిరిగి రావచ్చునని, శ్రీ జాన్సన్ వద్దనుంచి శ్రీ డిగాల్‌కు ఆయన మరొక లేఖ తీసుకు రావచ్చునని తెలుస్తోంది.

తనకు సొంత అణ్వాయుధాలు ఉండటాన్ని ఈ ఉపసంహరణకు ఫ్రాన్స్ ఒక కారణంగా చెబుతోంది.

——:o:——

## చాగ్లా, అశోక్ మెహతాలచే నామినేషన్ పత్రాల దాఖలు

బొంబాయి, మార్చి 13: రాజ్యసభకు జరిగే ద్వైపాక్షిక ఎన్నికలో పోటీచేసేందుకు గాను కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా, ప్రణాళికాశాఖామంత్రి శ్రీ అశోక్ మెహతాలు నిన్న మహారాష్ట్ర శాసనసభ నియోజకవర్గంనుంచి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

——:o:——

భువనేశ్వర్, మార్చి 13: నిన్న మధ్యాహ్నం ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడకు వచ్చిన యుగోస్లావ్ ప్రధానమంత్రి శ్రీ పీటర్ స్టాంబోలిక్‌కు ఘనస్వాగతం లభించింది.

# ప్రదేశ్‌లో మ్యూజియం

## మంటువు ప్రచురణ: సాంస్కృతిక నివేదిక సమర్పణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 12:

తెలుగులో లలితకళల సిద్ధాంతుంటువు తయారుచేయటం, సైన్స్ మ్యూజియం ఏర్పాటు, ఫతేమైదానంలో పదిన్నర లక్షల రూపాయలతో ఇండోర్ స్టేడియం నిర్మాణం ఆర్థిక దుస్థితిలోవున్న సాహిత్య వేత్తల సహాయానికై ఒక లక్షరూపాయలకు పైగా ధనం కేటాయింపు మొదలైన విషయాలను ప్రతిపాదిస్తూ సాంస్కృతిక వ్యవహారాల నివేదికను మంత్రి శ్రీ అప్పారావు రాష్ట్ర శాసనసభకు సమర్పించారు.

ఈ నివేదిక ప్రతులను శాసన సభ్యులకు అందజేశారు.

జిల్లా క్రీడాసంఘాలను ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని మంత్రి తన నివేదికలో అన్నారు.

కళాయాత్రల అకాడమీ ఏర్పాటు ప్రస్తుతానికి అవసరమనిగాన ప్రభుత్వం నిర్ణయించారు. [illegible] ఏర్పాటు చేయాలని అఖిల [illegible] ప్రభుత్వ సమావేశం [illegible] అందరికీ తెలిసినదే.

[illegible] మంత్రిత్వశాఖ విధ[illegible] తెలుగు, కళా[illegible] పరిశోధకులను అభివృద్ధి చేయటం [illegible] లక్ష్యం అని అన్నారు.

1965—66 లో ఆంధ్రప్రదేశ్ [illegible] అకాడమీ కార్యక్రమాల గురించి ఆయన పేర్కొంటూ శాస్త్రీయ పరిజ్ఞానంతోబాటుగా, ఆధునిక ఆంధ్ర సాహిత్యాన్ని కూడ ప్రోత్సహించటం యీ సంస్థ లక్ష్యమని అన్నారు.

ఈ లక్ష్యంతోనే ఉత్తమ కథానికల సంపుటికి, ఆధునిక కవిత్వానికి, నవలకు 1116 రూపాయల బహుమతులు యివ్వబడుతున్నవి. అకాడమీ పథకంక్రింద తయారుకాబడే నిఘంటువు అవసరమైన సమాచారం సేకరించటానికి ప్రత్యేక కార్యకర్తలను నియమించారని మంత్రి అన్నారు.

## అనంతపూరులో నాటక విద్యాలయం

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ గురించి ఆయన చెబుతూ సంగీతం, నృత్యం, నాటకాతుర్యం కనలో శిక్షణ యివ్వటానికి సంస్థ ఏర్పాట్లు చేస్తున్నదని అన్నారు. విజయవాడ, హైదరాబాద్‌లలోగల నాటక విద్యాలయాలు, తూర్పు జిల్లాలు, తెలంగాణా ప్రాంతాలకే కాగా ఉపయోగపడుతున్నందున, రాయలసీమవారికి ఉపయోగపడేందుకై అనంతపూరులో ఒక నాటక విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని నిశ్చయించారని మంత్రి చెప్పారు.

ఈ సంవత్సరం సాంస్కృతిక సంస్థల సహాయానికై 20 వేల రూపాయలను కేటాయించటం జరిగిందనీ, యీ సొమ్ము [illegible] పంచటం జరుగుతుందనీ ఆయన చెప్పారు.

లేపాక్షి శాసనానికి సంబంధించిన ఉపగ్రంథం యిటీవలే సమావేశపెట్టి, గ్రంథ [illegible] రాయాలని నిర్ణయాలు తీసుకొన్నదని మంత్రి అన్నారు. ఈ గ్రంథం వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రచురింపబడగలదని ఆయన అన్నారు.

సైన్స్ లకాడమీ చేస్తున్న పనిగురించి మంత్రి ప్రస్తావించి సైన్స్ మ్యూజియంను ఏర్పాటు చేయటానికి ఒక శాస్త్రాధికార సంఘాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు.

సెకండరీ పాఠశాలల సహాయానికై సంవత్సరాన్ని విజ్ఞాన గ్రంథాలయం ఏర్పాటు దాదాపు పూర్తి అయింది. 1966—67లో మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణకై చేపట్టి పాఠశాల ఏర్పాటుగూడ దాదాపు పూర్తి అయినట్టేనని మంత్రి అన్నారు.

రవీంద్రభారతిని యీ సంవత్సరాంతానికి ఎయిర్‌కండిషనింగ్ చేయటం జరుగుతుందని గూడ ఆయన వెల్లడించారు.

ఆధునిక భారతభాషల అభివృద్ధికై ఏర్పాటు చేయబడిన రాష్ట్రసంఘం సిఫారసు చేసిన 15 పథకాలను కేంద్రం ఆమోదానికై పంపటం జరిగింది. 1966—67 లోనే యివి అమలు చేయాలని రాష్ట్రప్రభుత్వం సిఫార్సు చేసింది.

వ్యాయామ శిక్షణకోర్సును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన పరిశీలనలో వున్నది. వ్యాయామ విద్యార్థులని అఖిల భారత క్రీడామండలి పేర్కొన్న స్థాయిలకు అభివృద్ధిచేయాలని రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది.

వరంగల్‌లో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం, చిత్తూరు, నెల్లూరు, తూర్పు గోదావరిజిల్లాలలో జిల్లాస్టేడియంలు కట్టబడుతున్న అని మంత్రి అన్నారు.

——:o:——

# 7 వ తరగతి ఉమ్మడి పరీక్ష

## శాసన సభలో మంత్రి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 13—ఉస్మానియా విశ్వవిద్యాలయ సవరణ బిల్లుపై అంగీకారంతో మొట్టికాయ వేశారని "లేట్ ఫూల్స్ డే" సల్లీ సవరణ తెస్తున్నారా? 7 వ తరగతి పరీక్ష గుంటూరుదాకా అల్లాజరగేటానికు మార్చరా అని శ్రీ సర్వేశ్వరరావు నిన్న శాసన సభలో అడిగారు.

7 వ తరగతిలో ప్రతివాడు 100 మార్కులలో 50 పెట్ట పరీక్షకు, మిగతా 50 మార్కులు తరగతిలో అభివృద్ధికి పెట్టి క్రింది తరగతిలో పెట్టతానని విద్యా మంత్రి అన్నారు.

కామన్ పరీక్ష, పబ్లిక్ పరీక్షకు తేడా ఏమిటని ఉప సభాపతి అన్నారు.

ఈ ఏడు పబ్లిక్ పరీక్ష 7 వ తరగతిలో పెడతారని అనుకొన్నామని, అది సాధ్య పడదని, ఈ ఏడు కామన్ పరీక్ష పెడతామని మంత్రి అన్నారు. రెండు రాష్ట్రాలు అంటికి ఒకటైనాని, ఒక దాన్ని కామన్, ఒక దాన్ని పబ్లిక్ అంటారా అని శ్రీ తేన్నేటి అన్నారు.

రెండు పబ్లిక్‌గాని ఒకదాన్ని కామన్ అంటారని ఉప సభాపతి అన్నారు. పబ్లిక్ అంటే వేరే వాళ్ల ప్రశ్నాపత్రాలు పెడతారని, వేరే చోట రిద్దతారని మంత్రి అన్నారు.

మంత్రి వివరముగా చెప్పారుగాని, దీనికై ఇంత రాద్ధాంతము అవసరము అని ముఖ్యమంత్రి అన్నారు.

ఉస్మానియాకు ఒకకోటి రూపాయలు ఖర్చువుంటే రూ. 62 లక్షలు ఈ బడ్జెట్‌లో వుంటే మిగతాది విశ్వవిద్యాలయం వారు చూచుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు.

కళాశాలలో తెలుగు బోధన పెట్టడంకు వారు చూచుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ పిల్లలమర్రికి బదులు చెప్పారు.

కళాశాలలో తెలుగు బోధన పెట్టడానికి శ్రీ పిల్లలమర్రి తెచ్చిన కోత తీర్మానానికి అనుకూలంగా 19, వ్యతిరేకంగా 90 వోట్లు వచ్చాయి. కోత తీర్మానం వీగిపోయింది.

# ఇందిరాగాంధీ ఆత్మవిశ్వాసం

## పార్టీలో తన బలం తనకు వున్నదని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 13: పార్టీ నాయకత్వానికి ఎన్నిక జరిగినతీరునుబట్టి తాను అంత సమర్థవంతమైన ప్రధానమంత్రిని కాదన్న అభిప్రాయాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ త్రోసిపుచ్చారు.

నిన్న ఇక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో ఒక విలేఖరి పై వ్యాఖ్యను చేస్తూ, పార్టీ నాయకత్వానికి ఎన్నిక జరిగిన సమయంలో శ్రీమతి ఇందిరను బలపరచని కాంగ్రెస్‌పార్టీలోని కొన్నివర్గాలు ఇప్పుడు ఆమెను బలపరుస్తున్నాయా అని అడిగారు.

దానికి శ్రీమతి గాంధి సమాధానమిస్తూ, యిలా అన్నారు: "నా ఎన్నిక జరిగిన తీరును గురించి నాకంటే ఈ పెద్దమనిషికి బహుశా ఎక్కువ తెలిసి వుండవచ్చు. కాని ఏ సమయంలోను అలాంటి విషయాలు నాకు వినరాలేదు. ఎవరు సమర్థించినా, సమర్థించకపోయినా ఒక వ్యక్తికివుండేబలం వుండనే వుంటుంది. పార్టీకి సంబంధించినంతవరకు ఒన్నాభిప్రాయాలు వున్నాయన్న సంగతి నాకు తెలియనిదికాదు. ఈ ఒన్నాభిప్రాయాలు ఎల్లప్పుడూ వుంటూవుండేవే. వారిలో ఎవరిని ఎందుకు బలపరుస్తారో చెప్పడం కష్టం."

కేంద్రం దుర్బలమైనదనే అభిప్రాయాన్ని కూడా ప్రధాని త్రోసిపుచ్చారు.

కొన్నిప్రాంతాలలో ప్రారంభమైన పేర్పాటు ఉద్యమాలు కేంద్రం బలహీనతకు చిహ్నమని పేర్కొనగా, ఈ ఉద్యమాలు ఇదివరకటినుంచీ వున్నాయని, ఇప్పుడిప్పుడే ప్రజలపృష్ఠిలో సమసిపోతున్నాయని ఆమె అన్నారు.

——:o:——

# 43 వేల టన్నుల గోధుమలు

## మార్చి 23 న బొంబాయికి నౌక రాక

న్యూఢిల్లీ, మార్చి 13: 43 వేల టన్నుల గోధుమలతోను, 1500 టన్నుల పాలపొడితోను మూడు నౌకలు ఈనెల 17, 23 తేదీలలో బొంబాయి, కలకత్తా, కాండ్లా రేవులకు చేరుకొనుచున్నాయి.

గోధుమలనౌక మార్చి 23 వ తేదీన బొంబాయి వస్తుంది. స్వీడన్, న్యూజిలాండ్ నుంచి పాలపొడిని తీసుకొనివచ్చే మరి రెండు నౌకలు కాండ్లా, కలకత్తా రేవులకు వస్తాయి.

పాలపొడిని రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలోని క్షామప్రాంతాలకు తరలిస్తారు.

# పతిత స్త్రీలకు సంరక్షణ గృహాలు

## 4 వ ప్రణాళికలో నెలకొల్పడానికి కేంద్రం యోచన: శ్రీమతి చంద్రశేఖర్ వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 13:

పతిత స్త్రీల సముద్ధరణకై నాలవ పంచవర్ష ప్రణాళికలో మండలాల స్థాయిలో అయిదు సంరక్షణ గృహాలు నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం సంకల్పించినట్లు కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ ఉపమంత్రి శ్రీమతి ఎం. చంద్రశేఖర్ నిన్న రాత్రి ఇక్కడి వెల్లడించారు.

వ్యభిచారవృత్తికి లోనైన మహిళకు 15 సంవత్సరాల నెలకొల్పాలని కూడా నిర్ణయించినట్లు ఆమె పేర్కొన్నారు.

సాంఘిక, నైతికోద్ధరణ వర్క్‌షాప్‌పై జరిగిన గోష్ఠిలో శ్రీమతి చంద్రశేఖర్ మాట్లాడుతూ, పాఠశాలలలో లైంగిక విజ్ఞానం గురించి విద్యార్థులకు బోధించాలన్నారు.

యువకులలో లైంగిక విజ్ఞానం కొరవడినందనే వ్యభిచారం పెరగడానికి ముఖ్యకారణమని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. పతిత స్త్రీలకుయిచ్చే శిక్షణవల్ల వారు స్వశక్తిపై నిలబడేందుకు దోహదం చేయాలని ఆమె వివరించారు.

కుటుంబ జీవనం, వైవాహిక బంధం గురించి స్వచ్ఛంద సంస్థలు భారీఎత్తున ప్రచారం సాగించాలని ఆమె కోరారు.

పతితలకు, వారి సముద్ధరణకై ఏర్పడిన సంస్థలకు మధ్య సమన్వయం సాధించేందుకు సంఘాలు కృషిచేయాలని ఆమె పేర్కొన్నారు.

వ్యభిచార సమస్యను సంఘం యావత్తూ సానుభూతితో పరిశీలించి అవగాహన చేసుకొని, పతితల పునరావాసానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని శ్రీమతి చంద్రశేఖర్ ఉద్బోధించారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి వర్క్‌షాప్‌కు ప్రారంభోత్సవం చేస్తూ, సంఘంలో ప్రధానసమస్య యువతరం వారిని సక్రమంగా పరిష్కరించాలన్నారు. ప్రస్తుత సమస్యలు వాటంతటవి నడుస్తున్నాయని, జాతి నెదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సుస్వభావమైన, సక్రమమైన కృషి లేదని ఆయన అన్నారు. యువతరంలో యౌవనము సక్రమపద్ధతులలో తీర్చిదిద్దాలని డాక్టర్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుత సమస్యలపై సక్రమమైన ప్రజాభిప్రాయం ఏర్పడితేనే ఇది సాధ్యమని ఆర్థికమంత్రి చెప్పారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు అధ్యక్షతవహించారు. సంఘం కార్యదర్శిని శ్రీమతి ప్రేమలతగుప్తా స్వాగతం చెప్పారు.

——:o:——

## ముఖ్యమంత్రి పర్యటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 13: ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఈనెల 15 వ తేదీన ఇక్కడ నుంచి బయలుదేరి ఢిల్లీ వెడతారు. 16 వ తేదీన తిరిగి వస్తారు.


ఆధునిక భవన అంతర్భాగాలకు

ఒక 40 వాట్ ఫ్లోరసెంట్ ల్యాంపుకు TMC 11/140 ఫిట్టింగ్ అందంగా తెలుపు బూడిద వర్ణాలలో ఉపయోగ చేయబడినది.

కొత్త ఫిలిప్స్ సింగిల్ ట్యూబ్ ఫిట్టింగ్

పనితనములో పొదుపు నైపుణ్యాము డిజైనులో అందము

ఇల్లు, ఆఫీసు, ఫ్యాక్టరీ లేక పావుల లోపల ప్రకాశానికి ఆధునిక విధానము — ఫిలిప్స్ కొత్త సింగిల్ ట్యూబ్ ఫిట్టింగ్ కల్గించే చల్లని ప్రకాశవంతమైన వెలుగు. నేడుగా గోడకు లేక సరంబికి తగిలించగల్గిన పెల్‌మెట్‌కు వెనుకబాటుగా ఉంచ వీలైనా లేక వేలాడ వీలైన ఫిలిప్స్ సింగిల్ ట్యూబ్ ఫిట్టింగ్ ఎటువంటి అలంకరణలకైనా అనువుగా ఉంటుంది — నన్నగా అందంగా ఉండడం చేత తక్కువ చోటును ఆక్రమిస్తుంది.

మీ ఖర్చుకు అత్యధికమైన వెలుగు లభిస్తుంది .... అవరోధాలు లేకుండా చాలాకాలం పనిచేస్తుంది .... ఇవన్నీ అతి తక్కువ నిర్వహణ ఖర్చులకే లభిస్తాయి — ఎందుకంటే ఫిలిప్స్ సింగిల్ ట్యూబ్ ఫిట్టింగ్‌కు విశిష్టకరమైన ఫిలిప్స్ విడిభాగాలు మరియు నరంజాములు కల్గిఉంటాయి.

మీ దగ్గరి ఫిలిప్స్ లైట్ డీలర్ వద్ద నేడే ఫిలిప్స్ సింగిల్ ట్యూబ్ ఫిట్టింగును కొనండి.

ఫిలిప్స్ PHILIPS

అని అడగండి

— మీనరకు మీవ్యయాన్ని పొందండి

అధికారంపొందిన ఫిలిప్స్ లైట్ డీలర్లు:

మునగా శింగరయ్య శ్రేష్ఠి సన్స్, 17/75 Y. V. స్ట్రీట్, కడప (A. P.)
సాయినాథన్ & కంపెనీ, బ్రాంక్ రోడ్, నెల్లూరు.
విజయ & కంపెనీ, మెయిన్ రోడ్, గుంటూరు.
ఎలెక్ట్రికల్ ఎంపోరియమ్, రాష్ట్రపతి రోడ్ తణుకు
వాసవి జనరల్ స్టోర్స్, తిమ్మన్‌పర్తి, గుంతకల్.
అసోసియేటెడ్ కమ్మర్షియల్ కార్పొరేషన్స్, 80.9-3, దాబా గార్డెన్స్ విశాఖపట్నం-4
మధు రేడియో హౌస్ సిటీ మార్కెట్, మెయిన్ రోడ్, కాకినాడ.
మోడరన్ ఆటో స్టోర్స్, కాన్వెంట్ స్ట్రీట్ విజయవాడ

జరీనా, మేరీ, లక్ష్మి

ముచ్చటైన ముగ్గురు బాలికలు. ఒకే స్కూలులో చదువుకుంటున్నారు. కలిసిమెలిసి ఆడుకుంటూ వుంటారు, ఒకరి రహస్యాలు మరొకరికి చెప్పుకుంటూ వుంటారు.

అతి హేయమైన మత, జాతి, కులభేదాలు వారు ఎరుగరు. ఇతరులను ద్వేషించడమేమిటో వారు ఎరుగరు.

జరీనా, మేరీ, లక్ష్మి—వీరు అమూల్యమైన భారతీయ సంస్కృతిలో భాగస్వాములు. స్వతంత్ర, సహైక్య భారతంలో జనించారు. విభేదాలు, కలహాలు ఎరుగరు. పరస్పర గౌరవంతో, సహనంతో శాంతియుత వాతావరణంలో వీరు పెరుగుతారు.

ఇది వారి జన్మహక్కు

యోగక్షేమం వహామ్యహం


Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 667, 660